వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 13 మే 2023

## రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

దువ్వూరు, మే 12, ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్‌కు రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు, పచ్చిరొట్టె విత్తనాలు అందుబాటులో ఉంచుతామని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దువ్వూరులోని రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఇందులో మండల వ్యవసాయ మండలి అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు రైతులకు అవసరమైన జీలుగులు, పెసర వంటి విత్తనాలు పంపిణీ చేయాలన్నారు. దీనిపై వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఇప్పటికే పచ్చిరొట్టె విత్తనాలైన జీలుగులు, పెసరలు అవసరమైన రైతులు తమ పరిధిలోని ఆర్‌బీకేల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ముందుగా పేర్లు నమోదు చేసుకుంటే వారికి అవసరమైన విత్తనాలు ఇంటి వద్దకు వచ్చేలా చూస్తామన్నారు. ఖరీఫ్ సీజన్‌కు గాను రసాయన ఎరువులు అందుబాటులో ఉంటాయని అందుకు అనుగుణంగా ఇప్పటికే గ్రామ సచివాలయాల్లో నిర్మించిన గోడౌన్లను స్వాధీనం చేసుకున్నామని ప్రభుత్వం కూడా ఉత్తర్వులు జారీ చేసిందని, ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం చేశామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం

వేంపల్లె, మే 12, ప్రభాతవార్త :



మాట్లాడుతున్న సీడీపీవో సునీత

పిల్లల్లో జ్ఞాపకశక్తిని, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా సంసిద్దత ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో సునీత అన్నారు. పులివెందుల ప్రాజెక్టు పరిధిలోని వేంపల్లె1 సెక్టార్ క్రిష్టియన్‌లైన్ అంగన్వాడీ సెంటర్ పరిధిలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. శారీరకాభివృద్ధి, బుద్ధివికాసం, గణిత భాషాభివృద్ధి, సృజనాత్మకత, అంశాలపై ప్రథమ్ సంస్థ సూపర్‌ట్రైనరు స్వరూపరాణి చిన్నారులకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గాయత్రి హాజరై, సూపర్‌వైజరు శ్రావణి, హెచ్‌ఎం గోవింద్, సీఎంఎస్‌కే అర్చన, ఆశ మాలిని, రమాదేవి, శైలజ, భాగ్యలక్ష్మి, లీలావతి, భాగ్యమ్మ, విజయ కుమారి, తదితరులు పాల్గొనా న్నరు.

## ముసల్‌నాయిని పల్లెలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

పుట్టా సుధాకర్‌యాదవ్



మైదుకూరు మే 12, ప్రభాతవార్త

మైదుకూరు మండలం ముసల్ నాయిని పల్లె గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ముసల్ రెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలన ముగిసిందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు, ఇక రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, రాబోవు సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు యం.సుబ్బారాయుడు( భీమయ్య) చీకిరి వెంకట సుబ్బయ్య, ఇస్మాయిల్, బండి తిరుమలయ్య, యన్.సుబ్బారాయుడు, సలీం భాష, జయభారత రెడ్డి, శీను, నాగమోహన్, రమణ, కిషోర్, పోలయ్య,లక్ష్మి నారాయణ రెడ్డి,ఇమామ్ సాబ్,జాఫర్ ,రామ్ బాబు, లాలా నాయక్, ప్రభాకర్,మేకల బాబు,నాగేశ్వర రావు తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తపుత్రుల దాహం.. నమ్మకానికి ద్రోహం

- ఎదుగుదలకే సహకరించిన కంపెనీలకు పంగనామాలు - కొందరి లీలతో కొల్లగొడుతున్న ముగ్గురాయి
- వాటాల పంపకాల్లో బయట పడ్డ నిగ్గు తేల్చే నిజాలు - 40 మిల్లులు మూత.. ఆ 7 మిల్లుల మోత

ఓబులవారిపల్లె, మే 12, ప్రభాతవార్త:



ద్వాపర యుగం, త్రేతాయుగం, కలియుగం, అన్ని యుగాలలోనూ నమ్మకం మాటపైన రాజుల కాలం నుంచి ఎంతో నమ్మకానికి విలువ ఉండేది. అయితే కలికాలంలోనే తిన్నింటి వాసాలనే లెక్కపెట్టే చందంగా కొందరు దత్తపుత్రులు దాహంతో నమ్మకానికి ద్రోహం చేస్తున్నారు. ఇది సభ్యసమాజం తలదించుకునేలా కొందరు అక్రమార్కులు అక్రమ సంపాదనకు ఆశపడి తమ ఎదుగుదలకే ఎంతో ప్రాముఖ్యతను చేయూతనందించిన ఓ ఎక్స్‌పోర్టు కంపెనీకే నమ్మక ద్రోహం చేసే వారున్నారంటే ముక్కున వేలేసుకోక తప్పడం లేదని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళ్తే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థను నమ్ముకొని కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి 175 మిల్లులు సంస్థ ముగ్గురాయిని నమ్ముకొని జీవించాలనే సంకల్పంతో బ్యాంకుల ద్వారా రుణాలు తెచ్చుకొని పల్వరైజింగ్ మిల్లులను నిర్మించుకున్నారు. అయితే గత టీడీపీ ప్రభుత్వంలో కక్ష కట్టి టీడీపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎక్స్‌పోర్టులకు స్థానికులకు ముగ్గురాయి సరఫరా చేయకుండా నిలిపివేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంగంపేట వాసులకు అన్ని విధాలా మంచి జరుగుతుందనే సదుద్దేశంతో ఎంతో సంతోషంగా ఉన్నారు. అయితే అప్పుడు జరిగిందేమీ లేదు, ఇప్పుడు ఒరిగిందేమీ లేదు అనే పదానికి నిలువెత్తు నిదర్శనంగా ఉందని చెప్పవచ్చు. అయితే అనివార్య కారణాల చేత కొన్ని మిల్లులు మూత పడ్డా ఆ 7 మిల్లుఉల మోతగానే ఉన్నాయని తెలుస్తోంది. అడ్డదారులు, అక్రమ మార్గాలతో రాత్రి చీకటి కోణాలలో ముగ్గురాయి దందా అందిన కాడికిఅందినట్లు కొందరు దత్తపుత్రులు దండుకుంటున్నారు. పైకి శ్రీగంధం నీతులు చెబుతూ దొమ్మర గుడిసెల్లో దూరుతున్నారనే సామెతకు అద్దం పట్టేలా వీరి తీరు ఉందని తెలుస్తోంది. వాటాల పంపకాల్లో కొందరు నిగ్గు తేల్చే నిజాలు వెల్లగక్కడం వెనక పెద్ద తలలే ఉన్నాయని చెప్పవచ్చు. వీటిని కొందరు అధికారులు అక్రమ రవాణా చేసినప్పటికీ అవి లోలోతున ఉన్నాయే తప్ప నిజమైన నిగ్గు తేల్చే నిజాలు బయటకు పొక్కడం లేదని విమర్శలు లేకపోలేదు. అది అలా ఉంటే మొదటి నుంచి చేయందించి బాగుపడాలని కొందరు అత్యాశ పరులు అన్నం పెట్టిన చేతినే నరికివేసినట్లు ఆ ఎక్స్‌పోర్టుకు రాత్రివేళల్లో తరలే ముగ్గురాయి సగం అన్‌లోడ్ చేసి సగం దత్త పుత్రుల వారి వారి పల్వరైజింగ్‌లకు లోపాయకారి ఒప్పందాలు చేసుకొని ముగ్గురాయిని దండుకుంటున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇదే తరహాలో ఒక్క పుత్రుడు లీలలు అంతా ఇంతా కాదని చెప్పవచ్చు. కొందరి చిరు వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకొని రాత్రివేళల్లో ముగ్గురాయి సరఫరా చేసుకొని అదే రాయిలో గ్రేడింగ్‌లు కలిపి ఓ ఎక్స్‌పోర్టు కంపెనీకి తిరిగి విక్రయించడం ఆశ్చర్యం కలిగతతిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ఎక్స్‌పోర్టుకు తరలించి సగం అన్‌లోడ్ చేయించి ఆ తరువాత కొందరు దత్తపుత్రుల మిల్లులకు రాయిని మూడో కంటికి తెలియకుండా ఉదయం తెల్లారగానే అదే రాయిని గ్రేడింగ్ చేయించి తిరిగి అదే ఎక్స్‌పోర్టు కంపెనీకి విక్రయించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటునానరని విమర్శలున్నాయి. ఏది ఏమైనా కొందరి నిర్వాకంతో నమ్మకానికి నమ్మక ద్రోహం చేయడం ఎంత వరకు సమంజసమని అలాంటి వారు తను తవ్వకున్న గోతిలో తానే ఎప్పటికైనా పడతాడని విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా రాత్రి వేళల్లో జరుగుతున్న చీకటి వ్యాపారానికి కళ్లెం వేయాలని రాబోయే కాలంలో భారీ మూల్యం చెల్లించుకొని నష్టాల బాటలో పయనించక తప్పదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## చుక్కల భూముల రైతులకు శాశ్వత పరిష్కారం

నెరవేరిన రైతుల కల - ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి, మే 12 ప్రభాతవార్త :



చుక్కల భూముల విషయంలో రైతులకు శాశ్వత పరిష్కారాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం చూపించిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సీఎం జగన్ నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించిన సమావేశంలో చుక్కల భూముల దశాబ్దాల సమస్యకు చరమగీతం పాడారన్నారు. గత నెలలో అసెంబ్లీలో కూడా చుక్కల భూముల విషయంపై చట్టం చేయడం జరిగిందని, కావలిలో జరిగిన సమావేశంలో సీఎం జగన్ జిఓ విడుదల చేయడం నిజంగా ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. దీనివలన చుక్కల భూముల రైతులకు ఎంతో మేలు జరిగినట్లు అవుతుందని, నేరుగా వారు హక్కులు పొందేందుకు అవకాశం కలిగిందని తెలియజేశారు. చుక్కల భూముల రైతులు ఎవరు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, లంచాలు ఇవ్వాల్సిన పనిలేదన్నారు. నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో క్రయవిక్రయాలు చేసుకొనే హక్కు-ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ చట్టం వలన చుక్కల భూముల రైతులకు పూర్తి హక్కులను పొందుతారన్నారు. ఎక్కడా దళారుల మాటలు నమ్మి ఏ ఒక్క రైతు నష్టపోకూడదని విన్నవిస్తున్నామని ఆయన తెలియజేశారు. దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న రైతుల కలను సీఎం జగన్ సాకారం చేశారని, పూర్తిగా చట్టబద్ధతంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా జగన్ ఆలోచనలతోనే సాధ్య పడిందన్నారు. ఈ చుక్క ల భూములలో డీకేటీ కానీ ప్రభుత్వ భూమి కానీ లేకుండా ఉంటే పూర్తి హక్కు దారులవుతారన్నారు. అలాగే ఇనాం భూములలో కూడా దేవుడి మాన్యాలు కానీ, దర్గా మాన్యాలు,వక్ఫ్ బోర్డ్ భూములు వంటివి మినహాయించి ఇనాం భూములకు కూడా పరిష్కారం లభించినట్లు అయిందన్నారు. త్వరలో సీఎం జగన్ డీకేటీ భూముల విష యంలో కూడా రెగ్యులరైజ్ చేసే దానిపై ప్రభుత్వం ఆలోచనలో ఉందన్నారు. అది కూడా జరిగితే నిజమైన రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. చుక్కల భూములు పరిష్కరించిన జగన్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## బిసి కార్పరేషన్లకు నిధులేవి : మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, మే 12 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన వాటికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తుందని రాయచోటి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాయచోటి పట్టణం 25వ వార్డులో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏమి మేలు జరగలేదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు ప్రాధాన్యత నామమాత్రమే అని విమర్శించారు. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో ప్రజల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లే ప్రతి ఓటర్లు కలిసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓట్లు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, మాజీ కౌన్సిలర్ మహబూబ్ బాషా, కొట్టే చలపతి తెలుగు యువత అధ్యక్షులు ఇనాముల ఇలియాస్ జగదీష్, రెడ్డయ్య, సర్దార్ జాబిర్, అఫ్జల్, శ్రీనివాసులు, దుగ్గనపల్లి వెంకటరామిరెడ్డి , శివారెడ్డి, మన్సూర్, రామకృష్ణ గౌడ్ , వెంకట్రామిరెడ్డి, సుభాన్ భాష, గంగాధర్ , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

డిఆర్వోఓ సత్యనారాయణ



కలెక్టరు ఆదేశముల ననుసరించి శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి డిఆర్ఓ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ ఆఫీసరు సత్యనారాయణ అధ్యక్షతన జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లాలో మలేరియా, డెంగ్యూ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కొండయ్య, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వేణుగోపాల్ పాల్గొని జిల్లాలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల కు వివరించారు. ఇందులో భాగంగా మున్సిఫల్, పంచాయితీ విద్యా మత్స్య మైన్స్ ఫారెస్ట్ అధికారులు వైద్యారోగ్య శాఖతో ఏ విధంగా సమన్వయం చేసు కోవాలన్న అంశాలపై చర్చించారు. జిల్లాలో మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో సమస్యాత్మక వార్డుల యందు ఫాగింగ్, డ్రైనేజీ మురుగునీరు చేరకుండా అపరిశుభ్రత వాతావరణం లేకుండా సానిటరీ సెక్రెటరీలను అప్రమత్తం చేయాలని అలాగే గ్రామాల్లో కూడా అన్ని కంటైనర్లు ఫ్రిడ్జ్ వాటర్ కూలర్లు ఇండోర్ ప్లాంట్స్ వాడుతున్న ప్రజలకు అవగాహన కల్పించి, బాధ్యతాయు తంగా ఆయా శాఖలు తమ విధులు నిర్వర్తిస్తూ వ్యాధులు ప్రభావకుండా నిరో ధక చర్యలు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అధికారి సత్యనారాయణ అధికా రుల తో పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరం : తులసిరెడ్డి

వార్త IV వ పేజీలో

## పోలీసులు హత్య కేసులో నిష్పక్షపాతంగా వ్యవహరించారు

- రాజకీయ పార్టీలకు, కులాలకు అతీతంగా నిందితులపై చట్టప్రకారంగానే చర్యలు
- కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ వెల్లడి

కడప క్రైం, మే 12, ప్రభాతవార్త:



పోలీసు యంత్రాంగం కమలాపురం పరిధిలో ఏప్రిల్ 7వ తేదీన మూలగడ్డ ఏరియా పొలంలో పనులకు వెళ్లిన వైఎస్ఆర్‌సీపీ కమలాపురం 20వ వార్డు ఇన్‌ఛార్జిగా ఉన్న కె.జైశంకర్‌రెడ్డి(49) అనే వ్యక్తిని తెదేపాకు చెందిన పల్లె శేఖర్‌రెడ్డితో పాటు ఇంకా కొంత మంది కలిసి వెళ్లి పథకం ప్రకారమే దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటనలో హత్యకు గురైన వ్యక్తి కుమారుడు కరంగుఇ నవీన్ కల్యాణ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు చట్ట ప్రకారం హత్య కేసును నమోదు చేసి నిందితులపై చర్యలు తీసుకున్నామని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం కడపంలోని తమ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీ నేతలు పోలీసులపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారనీ, ఈ విధానం మంచిది కాదని ఆయన తీవ్రంగా ఖండించారు. పోలీసులు జరిగిన హత్య సంఘటనలో ప్రత్యక్ష సాక్షులుగా ఉన్న హతుని కుమారుడి ఫిర్యాదు మేరకు ఇచ్చిన పేర్లను మాత్రమే నిందితులుగా చేర్చి వారిపైన మాత్రమే చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కేసులో ఇంకా కొందరు అరెస్టు కావాల్సి ఉందన్నారు. ఈ హత్య వ్యక్తిగత పాత కక్షల వలనే జరిగిందన్నారు. కులాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కేసులో సీఐ కానీ, ఎస్సై కానీ ఎలాంటి పక్షపాత ధోరణిగా వ్యవహరించలేదన్నారు. ఈ సమావేశంలో కమలాపురం సీఐ సత్యబాబు, ఎస్సై చిన్న పెద్దయ్యలు పాల్గొన్నారు.

## కక్షిదారులు సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్

లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : సీఐ మోహన్‌రెడ్డి

పీలేరు, మే 12ప్రభాతవార్తః



లోక్‌అదాలత్‌పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ మోహన్‌రెడ్డి తదితరులు

నేడు జరిగే మెగాలోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని పోలీసుస్టేషన్ నుంచి నెహ్రూబజారు వరకు మండల న్యాయసేవా అధికారులు, ప్రజా సంఘాలు, పోలీసులు న్యాయవాధులు, మహిళా పోలీసులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ స్థలం, పొలం దగ్గర కోపంతో గొడవలు పడి సివిల్, క్రిమినల్ కేసులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సమయం వధా కాకుండా కౌన్సిలింగ్ హోదా ఉన్న వ్యక్తి ద్వారా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని శాంతియుతంగా సత్వర న్యాయం పొందవచ్చునన్నారు. చిన్న చిన్న సమస్యలతో కోర్టు కెక్కిన కక్షిదారులు ఇరుపక్షాలు ఇష్టపడి లోక్ అదాలత్‌ను సంప్రదిస్తే అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని సీఐ మోహన్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై-2 రమణయ్య, ఏఎస్సై మేమ సుందర్, ఏఎస్సై హేమ సుందర్, ఏఎస్సై నాగప్పనాయక్, హెచ్‌సీ విజయ్, ప్రజా సంఘాల నాయకులు సుభాష్, మల్లికార్జున, పోలీసు సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

### అనంతరాజుపేట ఉద్యాన కళాశాల విద్యార్థులకు బంగారు పతకాలు

రైల్వేకోడూరు రూరల్, మే 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల విద్యార్థుల కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో తాడేపల్లె వెంకటరామన్నగూడెంలో శుక్రవారం రైల్వేకోడూరు అనంతరాజుపేటకు చెందిన ఉద్యానశాఖ విద్యార్థులు లక్ష్మీకళ, రవితేజ, పావనిలకు బంగారు పతకాలను అందజేసినట్లు, మంచి మా ర్కులు సాధించిన విద్యార్థులు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు రైల్వేకోడూరు ఉద్యానకళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లె నందు ఉద్యాన విద్యార్థులకు ప్రత్యేక కార య్రక్రమాన్ని నిర్వహించి కార క్ర మంలో విద్యార్థులకు బంగారు పతకాలను, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్య క్రమంలో ఉద్యాన కళాశాల అధ్యాపక బృందం రూత్, స్వరాజ్యలక్ష్మి, శ్యామ్ సుందర్‌రెడ్డి, లలిత, శివక్రిష్ణ పాల్గొని ఉత్తమ విద్యార్థులను అభినందించారు.

## రోడ్డుపాలవుతున్న టమోటా - రైతుకంట కన్నీరు

ధరలు లేక సంక్షోభంలో టమెటా రైతులు

మదనపల్లె, మే 12 ప్రభాతవార్త :



రోడ్డుపై పడవేసిన టమోటాలు

టమోటాకు గత ఆరు నెలలుగా ధరలు లేకపోవడంతో రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. అప్పులు చేసి సాగుచేసిన టమోటాకు గిట్టుబాటుధరలు లేకపోవడంతో పొలాల్లోనూ, రోడ్లపైన టమోటాలు పారబోస్తున్నారు. టమోటా సాగు చేసి రైతు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. రాష్ట్రంలోనే అన్నమయ్యజిల్లాలోని మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు వ్యాపార లావాదేవీలకు పేరు పొందింది. ఏడాది పొడవునా ఈ ప్రాంత రైతులు టమోటాను విస్తారంగా సాగు చేస్తారు. వేలాది మంది కూలీలు టమోటా వ్యాపార లావాదేవీలతో జీవనం పొందుతారు. బయట ప్రాంతాల్లో టమెటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు పతన దశకు చేరాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. మార్కెట్‌కు రోజూ 600నుంచి 800మెట్రిక్ టన్నులు వరకు టమోటాలు వస్తాయి. ఇక్కడ నుంచి తమిళనాడు, కేరళ, ఒడిస్సా, మహరాష్ట్ర, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలతో పాటు వివిధ ప్రధాన నగరాలకు టమోటాలు ఎగుమతి అవుతాయి. ధరలు లేకపోవడం వల్ల రైతుల పొలాల్లోనే టమోటాలను వదిలివేస్తున్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతాంగం కంటతడిపెడుతోంది. టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలనాయకులు సైతం మార్కెట్‌లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కనీసం గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాల్సి ఉందని పలువురు కోరుతున్నారు.

# యువకుడి హత్యకేసులో ముగ్గురి అరెస్టు

నిందితుల్లో ఒకరు ఇంజనీర్, మరో ఇద్దరు విద్యార్థులు - కారునెంబర్ ఆధారంగా కేసు నమోదు

మదనపల్లెక్రైం, మే 12 ప్రభాతవార్త:

మండలంలో ఇటీవల జరిగిన ఓ యువకుడి హత్యకేసులో ముగ్గరి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. నిందితుల్లో ఒకరు ఇంజనీర్ కాగా మరో ఇద్దరు విద్యార్థులు. అయితే పెట్రోల్‌బంకులో జరిగిన వివాదమే హత్యకు కారణం నిందితుల కారు నెంబర్ ఆదారంగా కేసు చేదించినట్లు డిఎస్‌పి తెలిపారు. శుక్రవారం తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. సత్యసాయి జిల్లా తనకల్లు మండలం కోటూరుకు చెందిన పఠాన్ అక్రమ్(24) కొద్దిరోజులుగా మదనపల్లె నక్కలదిన్నెలో నివాసం ఉన్న సోదరి షబానా ఇంటిలో ఉంటూ స్థానికంగా వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. ఈనేపథ్యంలో అక్రమ్ ఇతని బావ ఖాదర్‌వల్లీ వీరి స్నేహితులు నక్కలదిన్నెకు చెందిన వాటర్‌మెన్ సుధాకర్ కార్పెంటర్ బషీర్, మినీ టెంపో డ్రైవర్ రెడ్డిబాషాలు ఈనెల 7న ఆదివారం మద్యం సేవించేందుకు చిప్పిలికి చెందిన వీరేంద్రప్రసాద్ ఆటోలో కర్నాటక రాష్ట్రం రాయల్‌పాడు బార్‌కు వెళ్ళరు.వీరితో పాటు కడప జిల్లా సింహాద్రిపురం వల్లూరు మహమ్మద్‌రఫి, ఇతని పెద నాన్న, చిన్నాన్న కుమారులు కురబలకోట మండలం అంగళ్ళుకు చెందిన వల్లూరు మాబుషరీఫ్, వల్లూరు నవాజ్‌షరీఫ్‌లు కూడా అనే రోజు మద్యం సేవించేందుకు కారులో రాయల్‌పాడు బార్‌కు వెళ్ళారు. కాగా వీరి ముగ్గురూ ఒక బార్‌లో, ఆ నగురు కలిసి మరోబార్‌లో మద్యం సేవించారు. అనంతరం రాత్రి 10గంటల సమయంలో ఆ నలుగురూ కలసి ఆటోలో మదనపల్లెకు బయలుదేరారు. దారిలో ఓ పెట్రోల్‌బంకులో ఆటోకు రూ.300లు డీజల్ పట్టి పోన్‌పే చేశారు. అయితే పెట్రోల్‌బంకు సిబ్బంది బిల్లు ఇవ్వకపోవడంతో అక్రమ్, రెడ్డిబాషాలు గొడవ పెట్టుకొన్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. అదే సమయానికి నిందితులు ముగూగరు కారుకు డీజల్ పట్టుకునేందేకు బంకులోకి వచ్చారు. బిల్లు ఇవ్వకుంటే ఏం నష్టం లేదు. మీ గొడవతో మిగతా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో మాకుఆలస్యం అవుతోందని వారిని వాదించారు. మీ సలాహా అక్కర్లేదని బిల్లు ఇవ్వాల్సిందేలేకుండే ఇక్కడి నుంచి వెళ్ళేది లేదంటూ అక్రమ్, రెడ్డిబాషాలు కారులో ఉన్నవారిపై తిరబడ్డారు. స్థానికులు కలుగజేసుకొని ఇరువర్గాల వారికి సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఆరుగురు ఆటోలో మదనపల్లెకు బయలుదేరారు. తిరగబడి గొడవ చేసిన అక్రమ్, రెడ్డిబాషాలపై దాడి చేయాలని కారులో ఉన్న ముగ్గురూనిర్ణయించుకొన్నారు. ఈ నేపథ్యంలో ఆటో ఆంధ్ర, కర్నాటక సరిహద్దు ప్రాంతమైన చీకలుబైలు చెక్‌పోస్టు దాటి పల్లెకుచేరుకొంది. దీంతో ముగ్గూరు కలసి ఆటోకు అడ్డంగా కారు నిలిపి అక్రమ్, రెడ్డిబాషాలతో గొడవపెట్టుకొన్నారు. ఆగ్రహవేశాలతో రెడ్డిబాషాపై మూకుమ్మడిగా దాడి చేస్తుండగా భయపడిన అక్రమ్ ఆటో దిగి మదనపల్లెవైపు పరుగులు తీశాడు. దారిలో మదనపల్లె మండలం వేంపల్లి పంచాయితీ కూకటి మానుగడ్డ సమీపంలో పరిగెత్తుతున్న ఆక్రమ్‌ను పట్టుకొని దాడిచేశారు. కారులో ఉన్న జాకీ రాడ్‌తో తలపై మోదడంతో అధిక రక్తస్రావమై అక్కడిక్కడే మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపక్కనున్న చెట్లల్లో పడేసి వెళ్ళిపోయారు. మృతుడు కోటూరుకుచెందిన అక్రమ్‌గా నిర్ణారణ చేసి ఘటనపై బాధిత కుటుంబీకులకు సాచారంఅందించారు. ఆటోలు ఉన్న ఐదుగురిని స్టేషన్‌కు రప్పించి విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. వీరు ఇచ్చిన కారు నంబర్ ఆధారంగా నిందితులను గుర్తించి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితులను అదుపులోకి తీసుకొఇ కారును స్టేషన్‌కు తరలించారు. దర్యాప్తులో బాగంగా నిందితులను నేరం అంగీకరించారు. చెప్పినా వినకుండా తమపై తిరబడడంతో దాడి చేశామని చెప్పినట్లు ఒప్పుకొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న డిఎస్‌పి కేశప్ప

జాకీరాడ్ తీసుకొని తలపై మోదడంతోఅక్రమ్ మృతి చెందినట్లు నిందితులు పోలీసులకుచెప్పారు. ఈ కేసులో శుక్రవారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. అలాగే కారును సీజ్ చేశామన్నారు. నిందితుల్లో మహమ్మద్‌రఫి ఇంజనీర్ కాగా మాబుషరీఫ్ ఎంబిఏ, నవాజ్‌షరీఫ్ డిగ్రీ చదువుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు మృతి

కారు ఢీకొని వృద్ధుడు మృతి.. బొలోరో ఢీ కొని మహిళ మృతి

పెద్దమండ్యం మే 12 ప్రభాతవార్త





మృతిచెందిన బొజ్జయ్య. మృతిచెందిన కిట్టమ్మ

మండలంలోని సిద్దవరం సమీపంలో కారుఢీకొని వృద్ధుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం ఉదయం జరిగింది. పెద్దమండ్యం తాసీల్దార్‌కు చెందిన కారుసిద్దవరం మలుపు వద్ద అదపుతప్పి ద్విచక్ర వాహనానికి ఢీకొంది. వాహనంలో వెళుతున్న బొజ్జయ్య(70) అక్కడికక్కడే మృతిచెందగా మరోవ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అతన్ని చికిత్స నిమిత్తం 108లో మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వ్యక్తికి భార్య చనిపోయింది కొడుకు కోడలు మాత్రమే ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కారుడ్రైవర్ అర్షాద్‌ను అదుపులోకి తీసుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ వినోద్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### బొలోరోఢీకొని మహిళమృతి

స్థానికపంచాయితీ ఉప్పరపల్లె సమీప ంలో నల్లగుట్ట మలుపు వద్ద అదపుతప్పి బొలోరో వాహనం ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో కిట్టమ్మ(48) అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె వికలాంగురాలు బిక్షాటన చేసి జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఆమెకు భర్త, బిడ్డలు ఎవ్వరూలేరు. ఆమె సంపాదించన డబ్బుతో అన్నదమ్ముల బిడ్డలను,చెల్లెలిబిడ్డలను పోషిస్తున్నట్లు తెలిపారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం బాడీని మదనపల్లె ఏరియా అసుపత్రికి తరలించారు.ఎస్ఐవినోద్‌కుమార్ డ్రైవర్‌ను అదులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆమె మృతితో గ్రామంలో విషాదాయలు అలుముకున్నాయి.

## కువైట్ మినీ మహానాడులో జయరామ్‌నాయుడు

మదనపల్లె, మే 12 ప్రభాతవార్త :



ఎన్నారై తెలుగుదేశం కువైట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినీ మహానాడు కార్యక్రమంలో మదనపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామనేని జయ రామ్ నాయుడు పాల్గొన్నారు. శుక్రవారం బెంగుళూరు ఎయిర్‌పోర్టు నుంచి కువైట్‌కు వెళ్ళారు. కువైట్ ఏయిర్‌పోర్టులో జయరామ్‌నాయుడును ఘనగా స్వాగతం పలికారు. కువైట్‌లో మినీ మహానాడు కార్యక్రమాన్ని ఎన్నారై టిడిపి ఘనంగా నిర్వహిస్తుంది. ఏపికి మళ్ళీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కావాలని ఈ సందర్భంగా అక్కడ జరిగిన సమావేశంలో జయరామ్‌నాయుడు మాట్లాడారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని, ఉద్యోగస్తులకు భద్రత ఉంటుందని, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకు వచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తారని చెప్పారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను కువైట్‌లో ఎంతో వైభంగా జరగడం సంతోషమన్నారు. కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అమీర్‌బాబు, గోవర్ధన్‌రెడ్డి, నితిన్ కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రాజు, సజ్జ అజయ్, భస్కారా, ఐటిడిపి నవీన్‌కుమార్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## నూతన కోదండరామాలయంలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు


ప్రొద్దుటూరు మే 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక వసంత పేటలో వెలిసిన శ్రీ కోదండ రాముని నూతన దేవాలయంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, ధ్వజ శిఖర, శివపార్వతి, నందీశ్వర, నాగదేవత, వినాయక, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు శ్రీ విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై సకల పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు సాయంత్రం ఐదు గంటలకు అగ్ని ప్రతిష్టాపన, దీక్షా హెూమము, అంకు రార్పణ గావించినట్లు పేర్కొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. మే 14 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వినియోగం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు మే 15న వృషభరాజ్యములచే మండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమాలకు భక్తులు తెలివిగా పాల్గొని శ్రీరామచంద్రుడి ఆశీస్సులు పొందాలని వారు ఆకాంక్షిం చారు కార్యక్రమం నిర్వహించిన వారిలో మార్తల రామచంద్రారెడ్డి, జి గురు శేఖర్ రెడ్డి, మార్తల మునిరెడ్డి, దేవి రెడ్డి చిన్ని రెడ్డి, మల్లికార్జున యాదవ్, మేరువ ప్రసాద్, హరీష్, జి లక్ష్మీనారాయణ, అనిల్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి చంద్ర బద్వేలి గురువిరెడ్డి తదితరులు ఉన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో వెంకటేశ్వర విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు అర్బన్ మే 12, ప్రభాతవార్త



స్థానిక గీతాశ్రమం వీధిలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ విద్యార్థులు వైవియూ నిర్వహించిన మొదటి, మూడవ సెమిస్టర్ ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి యునివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ ఏ.హరినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ బిజెడ్సి మొదటి సెమిస్టర్ నందు రెహానా 9.8 జీపిఏ సాధించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.అలాగే బిజెడ్సి మొదటి సెమిస్టర్‌లో షబానా 9.64,సుశీల్ కుమార్ 9.46,రాణి 9.44,రూబీనా 9.30,మానస 9.14,మౌనిక 9.12,సుమయ 9.08,అనుష్క 9.08, ఎమ్మెస్ సీఎస్ విభాగంలో సులోచన 8.60,సుష్మ 8.51, బికామ్ విభా గంలో ధనశ్రీ 8.90,యాసిన్ 8.59, బిబిఏ విభాగంలో సనా 8.3 సాధించారు. అలాగే మూడవ సెమిస్టరు విభాగంలో ఎమ్మెస్ సిఎస్ విభాగంలో మహీన్ 9.52, ఎంపీసీఎస్ విభాగంలో లావణ్య 9.36,అరుణ 9.23, బిఎస్సీ బిజెడ్సీ విభాగంలో నాగ సౌమ్య 9.33,సఫియా 9.20,ఖలీజ అఫ్రీన్ 9.12, బికామ్ లో సభా ఖనమ్ 8.34,రాఘవేంద్ర 8.32,పూజిత 8.31, బిబిఏ విభాగంలో సుష్మ 8.90,అతుర్ రెహమాన్ 8.53,షమివుల్లా 8.50 జీపిఏలు సాధించారని తెలిపారు.విద్యార్థులను ప్రిన్సిపల్ మహమ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారదా భవాని,ఇంచార్జి ప్రిన్సిపల్ శ్రీకాంత్ రెడ్డి,యం.రామ మోహన్ అభినందించారు.

## నిరుపేద వధువుకు ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు అర్బన్, మే 12, ప్రభాతవార్త




ప్రొద్దుటూరు పట్టణం సైదా గారి వీధిలో మన ప్రజా సేవాసమితి కార్యాలయం నందు శుక్రవారం శ్రీని వాస నగర్ చెందిన కీర్తిశేషులు ఖాసిం వలి కుమార్తె పేద వధువు ఇమాంబి పెళ్లి ఖర్చుల గాను విఎస్ ముక్తియార్ సీఎం సురేష్ నాయుడు చేతులు మీదుగా వధువు తల్లికి 20 వేల రూపాయలు నగదు మరియు వధువుకు చీర అందించారు.ఈ కార్యక్రమంలో ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ధనవంతులు పేద వధువులకు పెళ్లిళ్లు చేయడానికి తమ వంతు సహాయం అందించాలని పెళ్లిళ్లు కాక చాలామంది పేద యువతుల వయస్సు పైబడి పెళ్లిళ్లు కాక చాలా నిరాశ గురవుతున్నారు. ఇలాంటి వారిని వెంటనే ధనవం తులు గుర్తించి పెళ్లిళ్లు చేయడానికి ఆర్థిక సాయం అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి ఉపాధ్యక్షులు షేక్ సలీం,ప్రధాన కార్యదర్శి హరి యాదవ్,ట్రెజరర్ మెహమూద్ సభ్యులు షేక్ నూర్,యువత అధ్యక్షులు జహీర్,ప్రధాన కార్యదర్శి యూసుఫ్, రిహాన్, రెహమాన్ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

### వైవీయూ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్

కడప మే 12, ప్రభాతవార్త



మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని యోగి వేమన విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. విశ్వవిద్యాలయ బొటానికల్ గార్డెన్ ను ఆయన ఉప కులపతి హెూదాలో తొలిసారిగా సంద ర్శించారు. గార్డెన్లో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా గార్డె న్లో వివిధ జాతుల మొక్కల సంరక్షణ, అంతరించిపోతున్న జాతుల మొక్కల పెంపకం గురించి గార్డెన్ బాధ్యులు ఆచార్య ఏ మధుసూదన్ రెడ్డి ఉపకుల పతికి వివరించారు. వృక్షశాస్త్ర ఆచార్యులుగా, పరిశోధకులుగా తనకు మొక్కల పెంపకం పట్ల ఆసక్తి ఎక్కువ అని, గార్డెన్ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఉపకులపతి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కులసచివులు ఆచార్య వైపివెంకటసుబ్బయ్య, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి, ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ ఎస్వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీభగవద్గీత యజ్ఞం

రామసముద్రం, మే 12 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయితీ దిన్నెపల్లె సమీపంలోని శ్రీగౌతిమ్మరాయ స్వామి కొండ ఆలయం నందు ఆలచధ్యాన మందిరంలో శ్రీక్రిష్ణ పరమాత్మంలకు అందించిన వేదనిలయమైన భగవద్గీత సారాంశం పూరిపూర్ణంగా 18 అధ్యాయంను మనందరి సంపూర్ణ సహకారంతో ప్రతినిత్యం ప్రతిరోజూ సాయంత్రం ఐదుగంటలనుంచి నిత్యన్నదాన బృహత్ కార్యంను నిర్వహిస్తున్నారు. భక్తతులందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## అమృతానగర్‌లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టిన అధికారులు

ప్రొద్దుటూరు అర్బన్ మే 12, ప్రభాతవార్త



ఇన్సాఫ్ సభ్యుల కృషితో అమృతానగర్లో పారిశుద్ధ సమస్యలపై సర్పంచ్ శివచంద్రా రెడ్డి, కొత్తపల్లి పంచాయితీ సెక్రటెరీ గురు మోహన్ సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయితీ పరిధిలోని అమృతా నగర్లో రెండు రోజుల క్రితం ఇన్సాఫ్ ఆధ్వర్యంలో మౌలిక వసతులపై పరిశీలించి అక్కడి ప్రజలకు సరైన దారులేక నివాసాల మధ్యలో జమ్ము,కంప చెట్లు పెరిగి పాములు తేళ్లు,విషపురుగులు ఇండ్లలోకి వస్తున్న విషయం త్రాగునీరు సక్రమంగా రావడంలేని విషయం రోడ్డు మార్గంలో వీధిలైట్లు లేని కారనంగా రాత్రిపూట అమృతానగర్ రావడానికి అనేక ఇబ్బందులకు గురికావడం, రోడ్డు కు ప్రక్కన కాలువకు రక్షణ గోడ లేకపోవడంవల్ల ప్రమాదకరంగా వుందని, గతంలో అనేక ప్రమాదాలు జరిగినట్లు స్తానిక ప్రజలు తమకు తెలియజేశారని ఆయన అన్నా రు. సమస్య లపై అధికారులతో సంప్రదించగా వెంటనే కొత్తపల్లి పంచాయితీ కార్యదర్శి గురు మోహన్ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి , స్పందించి అమృతానగర్లో వీధుల్లో పరిశీలన చేసి గ్రైనేజి కాలువలు,అడ్డ రోడ్లు రోడ్డు మార్గంలో వీధి లైట్లు త్వరలో ఏర్పాటు చేశ్తామని హామీ ఇచ్చారన్నారు. అమృతానగర్లో పారిశుద్ధ సిబ్బందితో శుభ్రం చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ నాయకులు బాష, ప్రతాప్, మున్న, విజయ్, హనీఫ్ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీని అరెస్టు చేయాలి : సిఐటియు

జమ్మలమడుగు, మే 12, ప్రభాతవార్త:



దేశ రాజధానిలో ఆందోళన చేస్తున్న రెజ్లర్లపై మోదీ ప్రభుత్వం తీరు దారుణమని జమ్మలమడుగు సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో దాసరి విజయ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని తమకు న్యాయం చేయాలని దేశ రాజధానిలో ఆందోళన చేస్తున్న వారిపై అండగా నిలవాల్సిన మోదీ ప్రభుత్వం తీరు అన్యాయమన్నారు. ఐదు రోజులుగా రాత్రనక, పగలనక ధర్నాలు చేస్తున్న వారికి మేధావులు, ప్రముఖులు అండగా నిలుస్తున్నారన్నారు. రెజ్లింగ్ ఫెడరేష్ ఆఫ్ ఇండియా అధ్యక్ష పదవి నుంచి ఆయన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్, సీఐటీయూ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, సీఐటీయూ నాయకులు దస్తగిరి, రాజు, కమల్‌బాషా పాల్గొన్నారు.

## సాధనతోనే కోరుకున్న స్థాయికి చేరుతారు

### – సీఐ సదాశివయ్య

జమ్మలమడుగు, మే 12, ప్రభాతవార్త:



సాధనతోనే ఏ వ్యక్తయినా తాను కోరుకున్న ఎంపిక చేసుకున్న స్థాయికి చేరతారని జమ్మలమడుగు అర్బన్ సీఐ సదాశివయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక బాలాజీ హైస్కూల్‌లో ఉత్తమ విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ సదాశివయ్య మాట్లాడుతూ తాను ఫేర్వెల్‌డే రోజు వచ్చి విద్యార్థులకు సూచనలు ఇచ్చేటప్పుడే బాలాజీ హైస్కూలు జమ్మలమడుగులోనే టాప్‌లో ఉంటుందని తెలిపానన్నారు. యాజమాన్యం పట్టుదల, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల ప్రోత్సా హంతోనే 590 మార్కులు సాధించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల స్కూలు ఫీజు మొత్తాన్ని తిరిగి ప్రైజ్ మనీగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పైబడిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, బాలాజీ హైస్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల శిక్షణ ఎంతో ఉపయోగకరం

### – మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి

జమ్మలమడుగు, మే 12, ప్రభాతవార్త:




ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఐదు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని దిగ్విజయం గా పూర్తి చేసుకొని శిక్షణ అనంతరం ఎన్ఐపీహెచ్‌ఎం డైరెక్టర్ జనరల్ సాగర్ హనుమాన్ సింగ్ చేతుల మీదుగా శిక్షణ ధృవపత్రం అందుకున్నట్లు వ్యవ సాయాధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు అందరికీ శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారని తెలిపారు. ఐదు రోజుల పాటు క్షేత్ర స్థాయిలో నులిపురుగుల నిర్ధారణ, నిర్వహణ, మొక్కల పరాన్నజీవి, నులి పురుగులపై జరిగిన శిక్షణలో ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నామని తెలిపారు. కోఆర్డినేటర్ సహాయ సైంటిఫిక్ అధికారిని డా.సునంద సాహు శిక్షణ కార్యక్రమం అందిం చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ డా.శ్రీమతి బి.ఎస్. సునంద, సాహు, డా.దామోదరాచారి, వ్యవసాయాధికారులు మహేంద్ర, సుమం త్, వెంకటలక్ష్మి, నాలుగు రాష్ట్రాల వ్యవసాయ ఉద్యానశాఖాధికారులు పాల్గొన్నారు.

## నీతినిజాయతీ నిర్భితికి మారుపేరు ప్రొ॥చింతా సుధాకర్

### లయన్ పఠాన్‌ఖాన్ వైస్‌ఛాన్సలర్‌కు సన్మానం

కడప మే 12, ప్రభాతవార్త



వైస్‌ఛాన్సిలర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన విశ్రాంత ప్రొఫెసర్ చింత సుధా కర్ నీతి నిజాయితీ నిర్భూతులకు మారు పేరు అని అల్ హబీబా విద్యాసంస్థల చైర్మన్ లయన్ పటాన్ అక్బర్ ఖాన్ పాల్గొన్నారు. శుక్ర వారం చింతా సుధాకర్‌ను విసి చాంబర్ నందు కలిసి ఆయనకు శుభాకాం క్షలు తెలియజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ చింతా సుధాకర్ బోధనా రంగంలో అపార అను భవాన్ని గడించిన గొప్ప అనుభవిజ్ఞుడు అని పరిశోధనా రంగంలో జాతీయ అంతర్జాతీయంగా. ఖ్యాతి గడించారని అన్నారు. ఆయన సమర్పిం చిన పరిశోధన పత్రాలు జర్మనీ, యునైటెడ్ కింగ్డమ్, అమెరికా సం యుక్త రాష్ట్రాలు, సైతం ప్రశంసించాయి అన్నారు. శ్రీ చింతామోహన్ ఆధ్వర్యంలో 26 మంది విద్యార్థులకు డాక్టరేట్లు, 15 మంది విద్యార్థులకు ఎన్ఫిల్డ్, ప్రధానం చేశారని అన్నారు. ఆయన విద్యార్థులు జర్మనీ, ఇజ్రాయిల్, దక్షిణ కొరియా, చైనా, అమెరికా, ఫిలిఫిన్ లాంటి దేశాలలో సైన్సుట్లుగా అధ్యా పకులుగా స్కాలర్స్‌గా స్థిరపడ్డారు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అత్యు త్తమ అధ్యాపక అవార్డుకు 2014వ సంవ త్సరంలో ఎంపికయ్యారు అని అన్నారు. అధ్యాపకుడిగా, స్కాలర్గా, డేమ్ సిడిసిగా, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామి నేషన్‌గా, వివిధ పదవీ బాధ్యతలను సమర్థవంతముగా నిర్వహించి శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీకి ప్రతిష్ఠాత్మక యూని వర్సిటీగా వన్నె తెచ్చారు అన్నారు. ప్రొఫెసర్ చింత సుధాకర్. మాట్లాడుతూ తనకు వైస్ ఛాన్సర్గా. నియమించినందుకు ప్రభుత్వానికి. కృతజ్ఞతలు తెలియజేస్తూ యోగివేమన యూనివర్సిటీలో సమర్థులైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటసుబ్బయ్య, పరీక్షల పర్యవేక్షకులు, ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి, డేమ్ సిడిసి ప్రొఫెసర్ సుబ్బయ్య ఉన్నారనీ, వారితో కలిసి కృషి చేస్తా మని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్, ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎస్వీ డిగ్రీ కళాశాల అధినేత ఈసీ మెంబర్ హరి నారా యణ, సాయి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్

### ఉప ముఖ్యమంత్రిచే అభినందన

రైల్వేకోడూరు రూరల్, మే 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్ఎ అబ్దుల్ ముజీబ్‌కు స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికైనట్లు ఆయన శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా వైసిపి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఎస్ఎ అబ్దుల్‌ముజీబ్ సేవలను గుర్తించి ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక చేశారని ఆయన తెలిపారు. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా దుబాయికి వెళుతున్న తరుణంలో రైల్వేకోడూరు లోని జామా మసీదు వద్ద ఎస్ఎ అబ్దుల్ ముజీబ్‌ను కలుసుకుని అభినందించి మరెన్నో పదవులను అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం తన పదవికి సహకరించిన పెద్దలందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎస్ఎ అబ్దుల్ ముజీబ్ పేర్కొన్నారు.

## మిట్స్‌లో ఆశ్వ 2కె-23 కల్చరల్ స్పోర్ట్స్

కురబలకోట, మే 12 ప్రభాతవార్త:



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజ నీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు జాతీయస్థాయిలో కల్చరల్ స్పోర్ట్సన పెస్ట్ ఆశ్వ2కె23 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా ఆర్ఆర్ఆర్ అకాడమి ప్రెసిడెంట్ ద్వారకనాథ్ జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో టెక్నో కల్చరల్‌స్పోర్ట్స్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నారి ఈ ఏడాది కూడా విద్యార్థులకు ఫేస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజులు పాటు నిర్వహించే ఈ కార్య క్రమంలో మ్యూజికల్ నైట్‌తో అలరిస్తారని తెలిపారు. ఇందులోభాగంగా సినిమా హీరో సత్యదేవ్ పాల్గొన్నా రని తెలిపారు. ఈ జాతీయ సదస్సులో విద్యార్థులు పేపర్ ప్రెసెంటే షన్, పోస్టర్ ప్రెసెంటేషన్, క్విజ్, డాన్స్, సోల సింగింగ్, ఫ్యాషన్, వాలీబాల్, క్రికెట్, చెస్, మొదలైన పోటీలలో పాల్గొన్నారు. కార్య క్రమంలో కళాశాల విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెదిరింపు కేసులో ఐదుగురు అరెస్టు

మదనపల్లెక్రైం, మే 12 ప్రభాతవార్త:



భూమి మాదేనంటూ యజమాని పై తిరబడి చంపుతామంటూ బెదిరించిన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఆయన కథనం మేరకు మదనపల్లెకు చెందిన గోపి నాయుడు భార్య సునీతకు మండలంలోని పొన్నూటిపాలెం పంచాయితీ భువనేశ్వరీనగర్‌లో ఎకరాకు పైగా భూమి ఉంది. ఈనేపథ్యంలో భూమి చుట్టూ పెన్సింగ్ వేస్తుండగా శుక్రవారం తిరుపతికి చెందిన దేవ, మణికంట, కొత్తపల్లె, అశ్వంత్, వెంకటేష్, శీనూ మదనపల్లెకు చెందిన తుపాకుల భరణికుమార్‌లు భూమి వద్దకు చేరుకొని వారిని అడ్డుకొన్నారు. ఈభూమి మాదేనంటూ ఇందులో తమకూ భాగం ఉందని యజమానితో గొడవ పెట్టుకొని ఆమెపై తిరగబడి చంపుతామని బెదిరించారు. ఈ క్రమంలో బాదితురాలు సునీత ఘటనపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు అప్రజాస్వామ్య విజయం

### ఆప్ నియోజకవర్గ కన్వీనర్ ఈశ్వరయ్య

పీలేరు, మే 12 ప్రభాతవార్తః




ఢిల్లీలో శాసన పాలనాధికారం క్రేజీ వాల్ సర్కార్ దే అని సుప్రీం కోర్టు ఇచ్చి న తీర్పు ప్రజాస్వామ్య విజయమని పీలే రు నియోజకవర్గ కన్వీనర్ ఈశ్వ రయ్య అన్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఢిల్లీ క్రేజీవాల్ ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య నడుస్తున్న వివాదంలో భూములు, పోలీసు వ్యవస్థ, శాంతి భద్రతలు మినహా అన్ని సర్వీసు అధికారాలపై శాసనాధికారం ఢిల్లీ క్రేజీవాల్ సర్కార్ దే నని ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చింది. దీంతో క్రేజీవాల్ ప్రభుత్వం అవినీతి అధికారుల భరతం పడుతుందని అన్నారు. అవి నీతిని అంతం చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆప్ ప్రభుత్వం ఏర్పడాలని అన్నారు.

## కార్యదర్శి నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

వాల్మీకిపురం, మే 12ప్రభాతవార్తః



మండలంలోని వాల్మీకిపురం పంచాయతీ సచివాలయం-4 (ఓబులంపల్లె) లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి శుక్రవారం విధులకు హాజరైంది. అయితే ఉదయం, మధ్యాహ్నం కు సంబంధించి హాజరు సైతం నమోదుచేసి విధులు నిర్వహించకుండానే వెళ్లిపోయింది. ఉదయం 11గంటలపైన సమస్యలను పంచాయతీ కార్యదర్శికి చెప్పుకుందాం అని వచ్చిన గ్రామస్తులకు చివరకు విసిగిపోయి స్తానిక ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్‌కు ఫిర్యాదుచేశారు. ఎంపీడీఓ తక్షణమే స్పందించి ప్రజలను శాంతింప చేసి సచివాలయం-4కు వెళ్లి విచారించి రిజిస్టార్‌ను పరిశీలించగా కార్యదర్శి విధుల్లో ఉన్నట్లు ఉదయం, మధ్యాహ్నం హాజరు నమోదు చేసింది. అయితే విదుల్లో లేకపోవడం గమనించిన ఎంపీడీఓ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీంతో వివిధ సేవల కోసం సచివాలయానికి వచ్చిన ప్రజలు తమ గోడును ఎంపీడీఓకు వెళ్లబోసుకున్నారు. గత కొంతకాలంగ పంచాయతీ కార్యదర్శి వద్దకు ఏపనికోసం వచ్చిన సరైన సమాధానం ఇవ్వకపోగా విసిగించుకుని మాట్లాడుతారని గ్రామస్తులు వాపోఓయరు. ఈవిషయమై ఎంపీడీఓను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి విధులకు హాజరైనట్లు రిజిస్టర్లు నమోదుచేయడం, విధుల్లో లేకపోవడం వాస్తవమేనని ఈవిషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేశామన్నారు.

## ఫ్లోరెన్సు నైటింగేల్ సేవలు చిరస్మరణీయం

వాల్మీకిపురం, మే 12 ప్రభాతవార్తః



1854-56లలో క్రిమియాలు యుద్ధం రావడంతో ఇక్కడ గాయపడిన సైనికులకు ఫ్లోరెన్సు నైటిం గేల్ సఫారీలు చేసి అందించిన సేవ లు చిరస్మరణీయమని స్తానిక జన విజ్ఞానవేదిక అధ్యక్షులు ప్రభు చరణ్ అన్నారు. శుక్రవారం స్థానిక వైద్య విధాన పరిషత్‌ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆద్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్సు నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఆమెచేసిన సేవలను కొనియాడారు. రోగుల పట్ల నర్సుల సేవాభావం ప్రదర్శిం చాలన్నారు. అనంతరం వైద్య సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సూపరింటెం డెంట్ ఫైరోజాబేగం, వైద్యులు సోని, లేఖ్య, హర్షిత్‌రెడ్డి, శ్రీలక్ష్మీ, ఏఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ పథకానికి ఎంపికైన కేవి.పల్లె ఆదర్శ పాఠశాల

కేవి.పల్లె, మే 12 ప్రభాతవార్తః



కేవి.పల్లెలోని ఆదర్శ పాఠశాల పీఎం శ్రీ పథకానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రెడ్డిప్రదీప్ తెలిపారు. ఈ పథకం ద్వారా పాఠశాలకు నేరుగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరవుతుందని ఆనిధులు పాఠశాలకు అవసరమైన మౌళికసదుపాయాలు కల్పించుకోవడం జరుగుతుందన్నారు. ఈపథకం ద్వారా పాఠశాలకు ప్రతి సంవత్సరం రూ.30లక్షలు చొప్పున 5 స ంవత్సరాల పాటు నిధులు మంజూరు అవుతాయన్నారు. ఆనిధులతో డిజిటల్ తరగతులు ఏర్పాటు, గ్రంథాలయం, ఉపాధ్యాయుల అభ్యసనా సామగ్రి క్రీడామైదానం సోలార్ విద్యుత్ వంటి వాటికి ఖర్చుచేయడం జరుగుతందన్నారు.

## 14న హనుమజ్జయంతి

పీలేరు, మే 12 ప్రభాతవార్తః

పీలేరులో సదుంరోడ్డులో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానం నందు14వ తేదీ ఉదయం 7-8.30గంటల మధ్య హనుమాన్‌మూలమూర్తికి రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చన, మహామంగళహారతి, సర్వదర్శనం తీర్థ ప్రసాద వితరణ జరుగుని ఆలయ కమిటీ సభ్యులుతెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకోవాలని అలయ అర్చకులు కోరారు. ఆలయ శిఖరం భిన్నం అయినందున బాలాలయం నిర్మించి కుంభాభిషేకం గావించుటకు దాతలు విరివిగా విరాళాలు ఇచ్చి శిఖర కుంభ ప్రతిష్టకు పాత్రులు కాగలరని ఆలయ ప్రధాన అర్చకులు రాజుస్వామి,నాగభూషణం తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పెద్దతిప్పసముద్రం మే 12, ప్రభాతవార్త



తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్దతిప్ప సముద్రం మండలం నవాబు కోట గ్రామపంచాయతీలోని వరవకసు వారి పల్లి క్రాస్ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టీవీఎస్ 50 వాహనం అశోక్ లైలాండ్ మినీ టెంపో వాహనం ఢీకొని టీవీఎస్ 50 ద్విచక్ర వాహనంలో వస్తున్న జి. శ్రీకాంత్ అనే వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పిటిఎం పోలీసుల కథనం వరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద తిప్ప సముద్రం మండలంలోని నవాబు కోట గ్రామానికి చెందిన జి. శ్రీకాంత్.( 27) ఇతను కర్ణాటక రాష్ట్రంలోని అంకాలమ్మ మడుగు గ్రామంలో గల ఓ ఆలయంలో పూజారిగా వ్యవహరిస్తున్నారు ప్రతిరోజు మాదిరిగానే ఆలయంలో పూజ కార్యక్రమాలు ముగించుకొని అనంతరం టీవీఎస్ 50 ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో వస్తుండగా వరకసువారిపల్లి క్రాస్ సమీపాన రాగానే చేలూరు నుంచి జింకల మిట్ట మీదగా నవాబు కోట రోడ్డు మార్గాన బి కొత్తకోట వైపు వెళ్లే కే ఏ 0 1 ఏ ఎఫ్ 47 34. అశోక్ లైలాండ్ మినీ టెంపో వాహనాన్ని నడుపుతున్న బీరంగి గ్రామానికి చెందిన రవి ఎదురుగా వస్తున్న టీవీఎస్ 50 ద్విచక్ర వాహనంను ఢీకొనడంతో మోటర్ బైక్ నడుపుతున్న శ్రీకాంత్ కు తీవ్ర రక్త గాయాలు కావడంతో అక్కడికి అక్కడే ఈ ప్రమాదంలో మరణించాడు విషయం తెలుసుకున్న ఎస్ఐ రవీంద్రబాబు సిబ్బందితో కలిసి రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు

## హనుమాన్ జయంతి వేడులకు ముస్తాబవుతున్న ఆలయాలు

బద్వేలు అర్బన్, మే 12 ప్రభాతవార్త :




హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని బద్వేలు పట్టణ పరిసర గ్రామీణ ప్రాంతాలలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టారు. ఇందులో భాగంగా పోరు మామిళ్ళ రోడ్ ఎగువ బ్రాహ్మణ వీధి నాగులచెరువు కట్ట వద్ద వెలసిన వీరాంజ నేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను నిర్వహించ నున్నారు. 14వ తారీఖున శాశ్వత విగ్రహ దాతలు పిండి లక్షుమయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 15వ తారీఖున ఆలయ కమిటీ ఛైర్మెన్ సన్నిబోయిన సుబ్బరాయుడు (గుజరాత్), వైస్ ప్రెసిడెంట్ ఇరగబోయిన చెన్నయ్య, సెక్రటరి దొండపాటి వెంకట రమణ, ట్రెజరర్ దూళ్ళ రమేష్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకుపూజ, సింధూరం అర్చనతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహి స్తారు. మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం, అనంతరం 3 గంటల నుండి స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించడం జరుగుతుంది.

**దాతల సహకారంతో హనుమాన్ జయంతి వేడుకలు :**

ఈ నెల 14, 15 తారీఖులలో జరగబోవు హనుమాన్ జయంతి వేడుకలు దాతల సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సన్నిబోయిన సుబ్బరాయుడు తెలిపారు. హనుమాన్ జయంతి వేడుకలలో పట్టణ, పరిసర ప్రాంత ప్రజలం దరూ విరివిరిగా పాల్గొని స్వామివారికి జరగబోవు ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బ్రయాన్స్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ నర్సెస్ డే వేడుకలు


పోరుమామిళ్ళ రూరల్, మే 12ప్రభాతవార్త:



అంతర్జాతీయ నర్సస్ డే సందర్భంగా బ్రయాన్స్ డే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో హాస్పిటల్ నర్సులకు రంగసముద్రం సర ్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి , చితా ్తగిరి ప్రణీత్‌రెడ్డిలు ఘనంగా శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధరాత్రి అయినా పేషెంట్లకు అవసరమైన పరిస్థి తుల్లో ఎల్లప్పుడూ వారు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. అపరేషన్ సమయాలలో అత్యవసర పరిస్థితులలో పగలు రాత్రి వేళల్లో సేవ చేస్తారని వారి సేవలను మరువలేమని, సేవకు నిజమైన నిదర్శనం వారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నర్సులచేత కేక్ కట్ చేయించి దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఓఎల్ఎఫ్‌హెచ్ఎం ఆరోగ్య రాణి, సంస్థ నిర్వాహకురాలు ప్రజ్వలరెడ్డి, డాక్టర్లు మౌనికరెడ్డి, జ్యోతి, సత్య, వెంకట్ నాగేంద్ర, ఆనంద్, ఎంపిటిసి మహబూబ్ పీరా, నర్సులు ప్రభావతి, భారతి, భాను, హాబీబా, జావిద్, మురళీ

## నందలూరు క్యాడె క్రికెట్ సబ్‌సెంటర్ అభినందనలు

నందలూరు, మే 12 ప్రభాతవార్త



నందలూరు మండలం క్యాడ్ సబ్ సెంటర్ లో జరుగుతున్న సమ్మర్ స్పెషల్ క్రికెట్ కోచింగ్ క్యాంపుకు క్యాడ్-డిసిఏ ఖాజామొహిద్దీన్, ఐపిఎల్ విజయ్, క్యాడ్ అపెక్స్ మెంబరు దౌలా శుక్రవారం పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రాక్టీస్ బాగా చేయాలని, మీకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఐపిఎల్ విజయ్ మాట్లాడుతూ అమ్మాయిలకు కడప క్యాడ్ స్టేడియంలోని క్యాంపులో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. అపెక్స్ సభ్యులు దౌలా మాట్లాడుతూ సమ్మర్ స్పెషల్ క్రికెట్ కోచింగ్‌క్యాంపు ద్వారా నందలూరు క్రికెట్ సబ్‌సెంటర్‌కు ఇంకా మంచిపేరు తీసుకురావాలని చెప్పారు. ఇంకా క్రీడాకారులకు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌ల్లో మెళుకువలపై తర్ఫీదు ఇచ్చారు. ఇందులో హెడ్ కోచ్ సయ్యద్ గాయాజ్, అసిస్టెంట్ కోచ్ ఫిరోజ్‌ఖాన్‌లోడి, డ్రైనర్ శివకోటి, క్యూరేటర్ హరిక్రిష్ణ పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం

### మాజీ ఎమ్మెల్యే రమేష్

మదనపల్లె, మే 12 ప్రభాతవార్త :



ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆవుల పల్లె, నేతిగుంటపల్లె, ముదివేడు ప్రాజెక్టుల నిర్మాణం తక్షణం నిలిపి వేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబునల్ తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు అభివృద్ధి చేయడాన్ని మేము వ్యతిరేకం కాదని కేవలం ప్రజావ్యతిరేక విధానాలకే వ్యతిరేకం అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజలను భయపెట్టి, మభ్యపెట్టి నష్టపరిహారం చెల్లించకుండా భూసేకరణ నిర్వహించడంపై బాధితులు ఎన్‌జిటిని ఆశ్రయించడంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రభుత్వానికి రూ.100కోట్లు జరిమానా విధించడం జరిగిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మోడెం సిద్ధప్ప, దేవరింటి శ్రీనివాసులు, నీలకంఠ, ఎస్.ఎం.రఫి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం: డిఎస్‌పి కేశప్ప

మదనపల్లెక్రైం, మే 12 ప్రభాతవార్త :



రాజీమార్గమే రాజమార్గమని మదనపల్లె డిఎస్‌పి కేశప్ప పేర్కొన్నారు. పట్టణంలోని న్యాయస్థానంలో 13న జరిగే మేగాలోక్‌అదాలత్‌కు ఎలాంటి ఫీజులు లేకుండా రాజీమార్గంతో కేసులు పరిష్క రించుకోవచ్చునని తెలిపారు. లోక్‌అదాలత్‌తో ఇప్పటి వరకు కేసులు రాజీమార్గాన్ని ఎంచుకొన్నారని గుర్తు చేశారు. రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో ఎంతోమంది కేసు లు రాజీ చేసుకొని సత్వర న్యాయం పొందారని తెలిపారు. ఈ సందర్భంగా రెండట పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి సిటిఎం రోడ్డు మీదుగా టౌన్‌క్లబ్, చిత్తూరు బస్టాండు, బెంగుళూరు బస్టాండు మెట్రోకాంప్లెక్స్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు లోకేష్‌రెడ్డి, హరిహర ప్రసాద్, ట్రాఫిక్ సిఐ రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది, మహిళా సంరక్షణ పోలీసులు, జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పశువుల కోసం అంబులెన్స్ ప్రారంభించిన ఎంపిపి

రామసముద్రం, మే 12 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపిపి కుసుమ కుమారి శుక్రవారం ఉచిత పశువైద్య అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పాడిరైతులకు అండగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, పశువైద్యంకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లను సిఎం ఇటీవల ప్రారంభించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పశుపోషణను పెంచేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. మండలంలో పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎవరైనా వైద్యంకోసం డబ్బులు అడిగితే తమ దృష్టికి తేవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ భాస్కర్ గౌడ్, మూగవాడి పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ రాధారెడ్డి, ఎంపిడిఓ సురేష్ బాబు, పశువైద్యాదికారిణి దివ్య, అంబులెన్స్ డాక్టర్ శివాని, సిబ్బంది, ప్రజాప్రతినిదులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## మన ఊరికే మన ఫ్యామిలీ డాక్టర్

రామసముద్రం, మే 12 ప్రభాతవార్త :



మండలంలోని పెద్దకురపల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో ప్రజలు ఇంటివద్దకే వైద్యసేవలు తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని డాక్టర్ సునిత కుమారి, పద్మజలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైద్యులే గ్రామాలకు వచ్చి రోగులకు చికిత్సలు ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతోందన్నారు. బిపి, షుగర్, గర్భిణీ, బాలింతలను 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు సూచించారు. ఇంటింటికి వెళ్ళి జ్వరం, దగ్గు, కీళ్ళ నొప్పులు, నరాల బల హీనత వంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి ఉచితంగా వైద్యం చేస్తున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎల్‌ఎఫ్ సురేంద్ర, ఎంఎల్‌ఎచ్‌పి ఉమాదేవి, డిఎఫ్‌ఓ సెల్వి, గీత, ఆశావర్కర్స్ భాను, గౌతమి, లక్ష్మీదేవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌ను మళ్లీ సిఎంగా గెలిపించుకొందాం : ఎమ్మెల్యే

నిమ్మనపల్లె, మే 12 ప్రభాతవార్త:





రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో తిరిగి జగన్‌ను అందరి సహకారంతో ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగు జడ్పిహైస్కూల్‌లో మూడవ విడత ఆసరా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నవరత్నాల ద్వారా అన్ని వర్గాల పేద ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో 591సంఘాలకు 5112మంది సభ్యులకు రూ.5.12కోట్లు చెక్కులను అక్కచెల్లెమ్మలకు అందజేశారు. ఎంపిపి నరసింహులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పిటిసి ప్రమీళ రమణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్‌ఆర్ నాయకులు జింకా వెంకటాచలపతి, శ్రీనివాసులురెడ్డి, యుగంధర్‌రెడ్డి, ఎంపిడిఓ లీలామాధవి, ఏపిఎం రజనీకుమారి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గంగజాతర

నిమ్మనపల్లె, మే 12 ప్రభాతవార్త:



గ్రామాల్లోని ప్రజలందరికి గంగమ్మ తల్లి కాపాడి అన్ని విధాల మేలు చేయాలని టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి రాటకొండ వెంకటేష్ అన్నారు. మండలంలోని ముష్టూరు పంచాయితీ ఎర్రప్పగారిపల్లెలో శుక్రవారం జరిగిన గంగజాతరలో ఆయన పాల్గొన్నారు. టిడిపి నాయకులు లక్ష్మన్న ఆహ్వానం మేరకు మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి, టిడిపి నాయకులు రమణ, విజయ్, చంద్రా, మల్లికార్జున, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు ఉత్సవంలో పాల్గొన్న చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, మే 12, ప్రభాతవార్త:



మైలవరం మండలం దొడియం గ్రామంలో హజరత్ సయ్యద్ షాలం పీరా ఖాద్రి వారి ఉరుసు మహోత్సవంలో శుక్రవారం జమ్మలమడుగు తెదేపా ఇన్ ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండండి

### – డా.మునికుమార్

తంబళ్లపల్లె, మే 12, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోసువారిపల్లె డా.మునికుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఆయన ప్రతి ఒక్కరికి చికిత్సలు నిర్వహించి ఆరోగ్య సూత్రాలు పాటించేలా సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురికి బీపీ, షుగర్‌తో పాటు పలు రకాల రక్త పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఓ వరమన్నారు. వైద్య సిబ్బంది సైతం సచివాలయ పరిధిలోని పంచాయతీలు, మారుమూల గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించి రోగులను గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ వైద్యశిబిరంలో ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, ఎంఎల్‌హెచ్‌పీ జాకీర్, ఏఎన్ఎం స్నేహలత, ఎంపీహెచ్ఏ కృష్ణా నాయక్, ఆశాకార్యకర్తలు, అమరావతి, యశోధ పాల్గొన్నారు.

## చీకటి జీవో రద్దు.. ప్రజాస్వామ్యమే గెలిచింది

తంబళ్లపల్లె, మే 12, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ అర్ధరాత్రిలో తెచ్చిన చీకటి జీవో (జీవో నెంబర్-1)ను హైకోర్టు కొట్టి వేయడంతో ప్రజాస్వామ్యమే గెలిచిందని తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు తంబళ్లపల్లె మండలంలో సంబరాలు చేసుకున్నారు. ఈ అరాచక ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవోరద్దుతో వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడినట్లే అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తినాయుడు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, సోమశేఖర్, రఘుపతి, తంబళ్లపల్లె, వరసతోపు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సాంబశివ, మ్యూజికల్ శివ, రామప్ప నాయుడు, రెడ్డప్ప, గంగుల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, బేరి శ్రీనివాసులు, గోపిదిన్నె సుధాకర్, కొట్టాల మాబు సాబ్, మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేది నర్సులే

### అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, మే 12, ప్రభాతవార్త:



రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించేది నర్సులే అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య పేర్కొన్నారు. నర్సుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులతో కలిసి కేక్ కట్ చేసి ఆసుపత్రిలోనే నర్సులకు శుభాకాం క్షలు తెలిపారు. రోగులకు అందుబాటులో ఉండి వారికి జబ్బు నయం అయ్యే వారకు జాగ్రత్తగా వైద్యం అందించడం జరుగుతోందని వారిని కొనియాడారు. కరోనా సమయంలో వైద్యులతో పాటు నర్సులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు చేసిన ఘనత వారిదే అన్నారు. కార్యక్రమంలో వైద్యులు ధరణీ, శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, సర్పంచ్‌లు వెంకట నారాయణ రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, లక్కిరెడ్డిపల్లె సొసైటీ డైరెక్టర్ సుబ్బరాజు, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ యాదవ్, ఆసుపత్రి సిబ్బంది రెడ్డి కృష్ణ, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

## తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఉదయ శంకర్‌రాజు

లక్కిరెడ్డిపల్లె, మే 12, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె మండల తహసీల్దార్‌గా ఉదయ శంకర్ రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నందలూరు తహసీల్దార్‌గా పని చేస్తున్న ఉదయ్ శంకర్ రాజు డిప్యూటేషన్‌పై లక్కిరెడ్డిపల్లె తహసీల్దారుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌ఛార్జి తహసీల్దారుగా ఉన్న నరసింహులు డిప్యూటీ తహసీ ల్దార్ స్థానంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఏర్పాటు చేసిన సమా వేశంలో తహసీల్దారు ఉదయ శధంకర్ రాజు మాట్లాడుతూ మండలంలోని రైతులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. భూ సమస్యలపై రైతులు స్వచ్ఛందంగా తమ వద్దకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు సిబ్బంది రైతులను తహసీల్దారు కార్యాలయం వద్దకు తిప్పుకోకుండా ఎక్కడికక్కడ గ్రామ స్థాయిలోనే వారి సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు, ఆర్ఐ సమ్మత్‌ఖాన్, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### మదనపల్లె డిఎస్‌పి కేశప్ప

మదనపల్లె, మే 12 ప్రభాతవార్త :



నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు మదనపల్లె డిఎస్‌పి కేశప్ప తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తన సబ్‌డివిజన్ పరిదిలో ఎలాంటి నేరాలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌దారులపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. సారా నియంత్రణ, అక్రమ మద్యం సరఫరాపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భూకబ్జాలకు పాల్పడే వారిపై కూడా ఫిర్యాదులు చేస్తే వెంటనే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తన డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకొంటామన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు కూడా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటు లో పోలీస్‌సేవలు ఉంటాయన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, ఎస్‌పి ఆదేశాల ప్రకారం శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నులిపురుగుల శిక్షణ ఎంతో ఉపయోగకరం

### – మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి

జమ్మలమడుగు, మే 12, ప్రభాతవార్త:



ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఐదు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని దిగ్విజయం గా పూర్తి చేసుకొని శిక్షణ అనంతరం ఎన్ఐ పీహెచ్ఎం డైరెక్టర్ జనరల్ సాగర్ హనుమాన్ సింగ్ చేతుల మీదుగా శిక్షణ ధృవపత్రం అందుకున్నట్లు వ్యవ సాయాధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు అందరికీ శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారని తెలిపారు. ఐదు రోజుల పాటు క్షేత్ర స్థాయిలో నులిపురుగుల నిర్ధారణ, నిర్వహణ, మొక్కల పరాన్నజీవి, నులి పురుగులపై జరిగిన శిక్షణలో ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నామని తెలిపారు. కోఆర్డినేటర్ సహాయ సైంటిఫిక్ అధికారిని డా.సునంద సాహు శిక్షణ కార్యక్రమం అందిం చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ డా.శ్రీమతి బి.ఎస్. సునంద, సాహు, డా.దామోదరాచారి, వ్యవసాయాధికారులు మహేంద్ర, సుమం త్, వెంకటలక్ష్మి, నాలుగు రాష్ట్రాల వ్యవసాయ ఉద్యానశాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రమాణాలు పాటించని నర్సింగ్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి

### – విద్యార్థి సంఘాల డిమాండ్

కడప ఎడ్యుకేషన్, మే 12, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాలు పాటించని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, నర్సింగ్ స్కూళ్లపై వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీ అధికారులు చర్యలు తీసు కోవాలని పీడీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు పథకం తెచ్చింది. అందులో అత్యంత ప్రధానమైనవి వైద్య విద్యారంగం అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జీఎన్ఎం, బీఎస్సీ, బీఎస్సీ ఎంఎల్‌టీ, ఎంపీహెచ్ డబ్ల్యూ, ఎంఎస్‌సీ 45 నర్సింగ్ కాలేజీలు ఉన్నాయని వీటిలో ప్రధానంగా కడప ప్రైవేటు నర్సింగ్ కాలేజీలు చాలా అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పాఠాలు బోధించడానికి సరైన ట్యూటర్లు, ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం అన్యాయమన్నారు. అటు వంటి కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో రెమిడియల్ క్లాసులు ఉపసంహరించుకోవాలి

కడప ఎడ్యుకేషన్, మే 12, ప్రభాతవార్త:

వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులచే పని చేయించు రెమిడియల్ తరగతులు బోధన, నాడు-నేడు పనులు పర్యవేక్షణ, వి లవ్ రీడింగ్ మొదలు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ, విద్యా శాఖాధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖాధ్యక్షుడు పోగుల వెంకటరామిరెడ్డ మాట్లాడుతూ విద్యా శాఖ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందినదని కావునా వేసవి సెలవుల్లో ఎటువంటి బాధ్యతలు కల్పించకూడదని పేర్కొన్నారు.సెలవుల్లో వారి వారి సొంత గ్రామాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి గడుపుటకు సెలవులు దోహదపడతాయని ముందస్తు యోచన ప్రకారం కార్యక్రమాలు నిర్వహణ ప్రయాణాలకు సంసిద్ధులై ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు రామమోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రఘుప్రసాద్, చంద్రమోహన్, జిల్లాకార్యదర్శులునాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరీదేవి విగ్రహ ప్రతిష్ట వేడుకలు

### విగ్రహ వితరణ చేసిన బండారు లక్ష్మీదేవి, సూర్యనారాయణ

### భక్తులకు అన్నదానం చేసిన చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు మే 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని చౌడేశ్వరి నగర్ లో శుక్రవారం శ్రీ నందవరం చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నాటక అకాడమీ డైరె క్టర్, కడప జిల్లా తొగట వీర క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు బండారు లక్ష్మీదేవి సూర్యనారాయణ శ్రీ చౌడేశ్వరి విగ్రహాన్ని వితరణ గావిం చారు. ఈ సందర్భంగా పాల్గొన్న సుమారు వెయ్యి మంది భక్తులకు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు లీలా కృష్ణ తెలిపారు ఈ సందర్భంగా అన్నం స్వరూపమని భక్తులకు అన్న ప్రసాదం అందించిన చల్లా రాజగోపాల్‌కు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహాన్ని వితరణగా అందించిన బండారు లక్ష్మీదేవి సూర్యనారాయణలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి భక్తులు పాల్గొన్నారు.

## నేడు జరుగు హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి

మైదుకూరు మే 12, ప్రభాతవార్త

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నేడు మైదుకూరులో జరుగు హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండని రాష్ట్ర సేవికా సమితి నాయకులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీ సీతారాముల నమ్మిన బంటు శ్రీ హనుమాన్ శోభాయాత్ర నేటి మధ్యాహ్నం గం 3:30నిమిషాలకు పట్టణంలో బైక్ ర్యాలీతో శోభాయాత్రా జరుగుతుందన్నారు.14వ తేదీ ఆదివారం హనుమాన్ జయంతి కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం వద్ద నున్న అచలానంద మఠం మఠాధిపతి వీరజానంద స్వామి ఆధ్వర్యంలో మైదుకూరు రాయల్ కూడలి నుండి ఉదయం 6గంటలకు ప్రారంభమై పోరుమామిళ్ల రోడ్డు లోని అంకాలమ్మ గుడి వరకు మహిళ మూర్తులతో కలిశ యాత్ర సాగుతుందన్నారు. కావున హిందూ బంధువులు అందరూ పాల్గొని యాత్రను జయప్రదం చేయవలసినదిగా కోరారు.


## కోసువారిపల్లె రోడ్డు మరమ్మతులు చేపట్టండి

తంబళ్లపల్లె, మే 12, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి కోసువారిపల్లె ప్రధాన రహదారి బురదమయంగా మా రింది. ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో గత కొన్ని రోజులుగా రోడ్డు గుంతలమయమై వాహన చోదకులకు నరకం కనిపిస్తోంది. తంబళ్లపల్లె నుంచి కోసువారిపల్లెకు సుమారు, 12 కి.మీ దూరం ఉంది. అందులో పాపన్న చెరువు పల్లి వరకు తంబళ్లపల్లె రోడ్డు గుంతలమయమై కనీసం నడవడానికి సైతం బాటసారులు తీవ్ర అసౌకర్యంగా ఉంది. కోసువారిపల్లె ప్రజలు మండల కేంద్రం తంబళ్లపల్లెకు రావడానికి ఈ గుంతలమయమైన రోడ్డుకు వెరసి వయా ముదివేడు మీదుగా సుమారు అదనంగా 20 కి.మీ దూరం లెక్క చేయక రావడం విశేషం. తంబళ్లపల్లె నుంచి కేవలం 8 కి.మీ దూరం గుంతల రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా నర్సుల దినోత్సవం

తంబళ్లపల్లె, మే 12, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం నర్సుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సు గ్లోరీ ఆధ్వర్యంలో దేశంలోనే మొదటి నర్సు ఫ్లోరిన్ సా చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం ఆమె చేసిన సేవలను స్మరించుకొని ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని రోగులకు వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశాలత మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో నర్సులు రోగులకు అందించే సేవ మరువరానిదన్నారు. కార్యక్రమంలో డా.బాబా, నర్సులు మరియమ్మ, ఎప్సిబా, సుమతి, ఐసీటీసీ కౌన్సిలర్ చందు, బాలాజీ, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ ఫలితాల్లో సత్తాచాటిన వేదవ్యాస విద్యార్థులు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త :



యోగి వేమన యూనివర్సిటీ సెమిస్టర్ డిగ్రీ పరీక్షా ఫలితాలలో శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థి ,విద్యార్థినులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరెస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిసారు. మొదటి సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో టి.అహమ్మద్ 9.66, ఎ.నాగ సుష్మిత 9.56. యం.ఎస్.సిఎస్ విభాగంలో జి.లావణ్య 9.38, యస్.యం.అల్తాఫ్ 9.11. బి.కామ్ విభాగంలో కె.వినిత 8.96, యం.వెంకటమ్మ 8.89, యస్.నసిరా భాను 8.89. మూడవ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో పి.అర్చన 9.33, వి.గాయత్రి 9.12. యం.ఎస్.సిఎస్ విభాగంలో యు.భవాని 9.33, బి.శ్రీ దీక్షిత 9.09. బి.కామ్ విభాగంలో ఎ.హర్షిత 8.70, వి.లిఖిత రెడ్డి 8.50. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన రెడ్డి, యన్.యస్.యస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## వైసీపీ ప్రభుత్వ అహంకారానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు

కడప వైద్యవిభాగం, మే 12, ప్రభాతవార్త:



ప్రజలను బెదిరించి, ప్రతిపక్షాల మీద దాడులు చేస్తున్న వైసీపీ ప్రభఉత్వ అహంకార, అణచివేత ధోరణికి హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని టీడీపీ పోలి ట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. నాడు జగన్ పాదయాత్ర చేశాడంటే కారణం చంద్రబాబు. జగన్‌కు సెక్యూరిటీ పెట్టి మరీ పాదయాత్రకు అనుమతి ఇచ్చారన్నారు. కానీ నేడు లోకేష్ పాదయాత్ర అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా తమ గళాన్ని వినిపించే హక్కు ఉంది. ప్రభుత్వాలు, ప్రజా శ్రేయస్సు మరిచి పాలన సాగించినప్పుడు శాంతియుతంగా నిరసనలు, ధర్నాలు చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. అందుకే ఇలాంటి చల్ల చట్టాలు, ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకురావడం మానుకోవాలని హితవు పలికారు. హైకోర్టు జీవో నెంబర్ 1ని కొట్టివేసినట్లే జగన్ పాలనను కూడా ప్రజలు తిరస్కరించడం ఖాయమన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

పెండ్లిమర్రి, మే 12, ప్రభాతవార్త:

ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి గాను పెండ్లిమర్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ (హెచ్‌ఈపీ), బీకాం (జనరల్), బీఎస్సీ(ఎంపీసీ), బీఎస్సీ (బీజెడ్‌సీ) కోర్సులలో అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక పూజలు

పెండ్లిమర్రి, మే 12, ప్రభాతవార్త:

దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణలో భారతీయ సంస్కృతి, సనాతన ధర్మపరిరక్షణార్థం ఆంధ్రరాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, సమస్త రాష్ట్ర ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం పాడి పంటల సమృద్ధి, ప్రకృతి మాత అనుగ్రహం కోసం ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు అష్టోత్తర (108), కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం సంకల్పాన్ని ముఖ్యమంత్రి జగన్ చేపట్టినట్లు చేపట్టినట్లు పొలతల మల్లేశ్వర దేవస్థానం ఛైర్మన్, పాలక మండలి సభ్యులు అంబటి రాజగోపాల్‌రెడ్డి, కార్యనిర్వాహకులు కె.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ప్రతి రోజూ ఉదయం కలశారాధనలు, అభిషేకాలు, మండవ పూజలు, హోమాలు జరుగుతాయని సాయంత్రం ప్రసిద్ది దేవాలయాల స్వామి వార్లకు కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ఈవో మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పంపిణీ చేశారు.

## వార్త కథనానికి స్పందన

## 104 ఉద్యోగులకు జీతాలు మంజూరు

కలికిరి, మే 12, ప్రభాతవార్త:

104లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్థులకు ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి జీతాలు శుక్రవారం విడుదల చేసింది. వార్తా దినపత్రిలో జీతాలు అందక 104 ఉద్యోగుల ఆకలి కేకలు అనే శీర్షికన ప్రచురితం కావడంతో ప్రభుత్వం స్పందించి జీతాలు విడుదల చేసింది. దీంతో 104 ఉద్యోగులు వార్తా దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముళ్లపొదలను తొలగించాలి

కలికిరి, మే 12, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె - కొమ్మేపల్లె రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించాలని స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, ప్రయాణికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. మర్రికుంటపల్లె- కొమ్మేపల్లె మార్గంలో ఆర్టీసీ బస్సు, వాహనాలు రాకపోకలు అధికంగా జరుగు తుంటాయి. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ఇటీవల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జీవో నెం. 1 రద్దు ప్రభుత్వానికి చెంపపెట్టు

### రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు మే 12, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే కాకుండా ప్రజలకు గొంతు నొక్కేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకోవచ్చిన జీవో నెంబర్1 ని ఏపీ హైకోర్టు కొట్టివేస్తూ తీర్పు చెప్పడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని ఇది ప్రజా విజయమని రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం రాష్ట్రంలో ప్రతిపక్ష నేతల సమావేశాలను అడ్డుకునేందుకే జీవో నెంబర్ వన్ ను తీసుకురావడం అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం సరికాదన్నారు. నాడు చంద్రబాబు పాలనలో ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు అప్పటి జగన్ పాదయాత్రకు ఇలాంటి అడ్డంకులు లేకుండా పటిష్ట బందోబస్తు కల్పించిన ఘనత చంద్రబాబుది అన్నారు. ప్రజాస్వా మ్యంలో ప్రతి ఒక్కరికి తమ గలాన్ని వినిపించే హక్కు ఉందని ప్రభు త్వాలు ప్రజా శ్రేయస్సు మరిచి పాలన సాగించినప్పుడు శాంతి యుతం గా నిరసనలు ధర్నాలు వ్యక్తపరిచే హక్కు ఉందన్నారు. అధికారం ఉందన్న అహంకారంతో అడ్డగోలుగా నల్ల చట్టాలు పనికిరాని పాల సీలు ప్రవేశపెట్టడం సీఎం జగన్‌కే చెల్లిందని విమర్శించారు. ప్రజా స్వామ్యం లో ప్రతిపక్షాలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు ఇకనైనా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన లను మానుకొని రాష్ట్రంలోని ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడే విధంగా పాలన కొనసాగించాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో ప్రొద్దు టూరు తెలుగు యువత కార్యదర్శి పల్ల సాయిరాం పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

### టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 12, ప్రభాతవార్త



ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి న నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని వైసీపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డు లోని పవర్ హౌస్ రోడ్డులో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో ఆయ న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అవినీతి అరాచకం దౌర్జన్యాలతో జగన్ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ఖలీల్ భాషా, నాయబ్ భాష, డిసిఎస్‌ఆర్ దాదా పీర్, వెలవలి జాకీర్, మేరువ మూర్తి, పెన్నా నగర్ మజీద్, గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, శివ, పగిడాల కన్నయ్య, చిన్న, ఈశ్వర్ రెడ్డి నగర్ చలమయ్య, రామచంద్రారెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సవ మూర్తి ఊరేగింపు

గాలివీడు, మే 12ప్రభాతవార్త:



మండలంలోని పూలకుంటలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవతా ఉత్సవ మూర్తి గ్రామోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఉత్సవ మూర్తి ప్రధాత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పప్పిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి కుటుంబీకులు ఉత్సవ మూర్తికి వేద పండితులు సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రదమ పూజలు నిర్వహించారు. అనంతరం చౌడేశ్వరీ ఉత్సవ మూర్తిని గ్రమంలోని పదకొండుపల్లెల్లో గ్రామోత్సవం నిర్వహించి రాత్రికి ఆలయ ప్రవేశం చేశారు. అనంతరం శనివారం వేకువజామునే అమ్మవారి మూలవిరాట్ మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి సర్వాంగసుందరంగా అలంకరిస్తారు. వండిన సొద్దలకూడూ నైవేద్యంతో జాతర ఆరంభమవుతుంది. రాత్రికి నిండు తిరుణాల, ఆదివారం మైల తిరుణాలతో జాతర ముగుస్తుంది.

# వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు



రాయచోటి టౌన్, మే 12ప్రభాతవార్త:

పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి.రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వాములు, శ్రీ భద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సరా వ్వంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రావుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# 14న హనుమత్ జయంతి

దువ్వూరు, మే 12, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం నందు 14న ఆదివారం శ్రీ హనుమత్ జయంతి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్వామికి ఆకుపూజ, హోమం, అన్నదాన కార్యక్రమాలుంటటాయని, జనమేజయ మహరాజుచే ప్రతిష్టించబడి అనేక పూజలు అందుకుంటున్న హనుమాన్ దేవాలయంలో ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. శుక్రవారం స్వామి వారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, గణపతి పూజ, శ్రీరామ హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

# డీలర్లతో సహాయ వ్యవసాయ సంచాలకులు సమీక్ష సమావేశం



పెండ్లిమర్రి, మే 12, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలో ఉన్న ఎరువులు, పురుగు మందుల డీలర్లకు సహాయ వ్యవసాయ సంచాలకులు కడప వారు (ఏడీఏ) సుబ్బారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు 2023-24 సంవత్సరానికి కొత్త రిజిస్టర్లు పెట్టుకోవాలని సూచించారు. అలాగే ప్రతి 15 రోజులకు ఒక సారి స్టాక్ రిపోర్టు మండల వ్యవసాయాధికారికి ఇవ్వాలని తెలిపారు. ప్రతి 3 నెలలకు వ్యవసాయాధికారితో తనిఖీ చేయించి రిపోర్టు పంపాలన్నారు. మరియు నిషేధిత బయో మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బ్లెస్సీ, ఏఈఓలు గంగాప్రసాద్, గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలిజలపై కమలాపురం ఎమ్మెల్యే కక్ష సాధింపు

## - టీడీపీ కార్యనిర్వాహ కార్యదర్శి హరిప్రసాద్


కడప వైద్యవిభాగం, మే 12, ప్రభాతవార్త:



చంద్రబాబు, పవన్ కల్యాణ్ పొత్తు కుదురుతుందని వైసీపీలో వణుకు మొదలైంది. దీంతో అరాచకాలకు తెరలేపాలన్న కుట్రకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి బలిజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. పార్టీ మారిన బలిజ నేతలను పోలీసులపై ఒత్తిడి తెచ్చి హత్య కేసులో సంబంధం లేకున్నా ఇరికించారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరిప్రసాద్ అన్నారు. ఎస్పీ అధికార పార్టీకి తొత్తుగా మారి పోలీసు వ్యవస్థకే చెడ్డ పేరు తెస్తున్నారని ఆయన ఆరోపించారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో బలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమలాపురంలో ఓ వ్యక్తి హత్యకు గురి కావడంతో పోలీసులు కొందరిపై విచారణ చేశారన్నారు. అందులో బలిజ సామాజిక వర్గానికి చెందిన దాది రామయ్య, నీలం నాగేంద్రలు ఉన్నారన్నారు. దీంతో తమ పార్టీ నేత పుత్తా నరసింహారెడ్డితో కలిసి ఎస్పీ దగ్గరికి వెళ్లి వారిద్దరికి ఎటువంటి సంబంధం లేదని వివరించామన్నారు. వారి పేర్లను తొలగిస్తామని చెప్పారన్నారు. అయితే బలిజలపై కక్ష కట్టిన ఎమ్మె ల్యే రవిరెడ్డి ఎస్పీపై ఒత్తిడి తేవడంతో సంబంధం లేని వారిపై కేసు నమోదు చేయించి రిమాండ్‌కు తరలించారు. నరేంద్ర ఇటీవల వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారని దీంతో బలిజల చీత్కారం మొదలైందని తెలుసుకొని ఇలాంటి అక్రమ కేసులకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసుల తీరు మారాలని చెప్పారు. ఈ సమావేశంలో బలిజ సంఘం నేతలు తోటా రామచంద్రయ్య, వెంకటయ్య, దండు సుబ్బరాయుడు, జింకా సుబ్బరాయుడు, మల్లేష్, చలపతి, గంధం మోహన్, ప్రసాద్, మల్లేష్, ప్రశాంత్, పాండు, సురేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలతో బీటెక్ రవి

పులివెందుల, మే 12, ప్రభాతవార్త ః



పులివెందుల నియోజకవర్గ తెదేపా కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి శుక్రవారం సమావేశం నిర్వహించారు. పట్టనంలోని బ్రాహ్మనపల్లె రోడ్డులో ఉన్న తెదేపా నూతన కార్యాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమై చర్చించారు. తెదేపా నాయకులకు, కార్యకర్తలకు నష్టం కలిగించే చర్యలను సహించబోమని, న్యాయ పోరాటం కొరకు ఎంతవరకైనా ముందుకు వెళ్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను అధికారంలోకి తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బ్రాహ్మణపల్లె వెంకటరామి రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్,

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

## ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి



నందలూరు, మే 12 ప్రభాతవార్త

నందలూరు మండలం ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్రంలోని చిన్న, మధ్యతరగతి ప్రజలను అన్నిరకాల రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొంటుందని, వారికి అవసరమైన విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందుతాయని, వాటిని సక్రమంగా అర్హులైనవారికి చేరేవిధంగా చూడాలన్నారు. అలాగే కొత్తగా పెళ్లి అయిన జంటలకు కళ్యాణమస్తు, దుల్హాన్ కింద ఒక జంటకు లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం అందజేసి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని, ఈవిధంగా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకువెళుతున్నారన్నారు. అలాగే విద్యార్థులకు, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు పథకం ద్వారా తీర్చిదిద్దడం, విద్యార్థులకు మంచి యూనిఫాం, పౌష్టికాహారం, అమ్మఒడి వంటి పథకాలను పెట్టి విద్యార్థులకు చక్కగా తీర్చిదిద్దుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అన్నిశాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు అందుబాటులో ఉండి సరైన విధంగా సేవలు చేయాలని అందరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు గండికోట ఉషాసుబ్బారెడ్డి, మండల ఇన్‌ఛార్జి తహశిల్దారు మోహనకృష్ణ, మండల ఉపాధ్యక్షురాలు తుమ్మల భావనశ్రీధర్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు పఠాన్‌కలీమ్, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, ఎస్ఐ శంకర్‌నాయక్, ఎంపిడిఒ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌లోనే సత్వర పరిష్కారం

## జూనియర్ న్యాయమూర్తి కె.లత



నందలూరు, మే 12 ప్రభాతవార్త

డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటి కడప వారి ఆదేశాల మేరకు నందలూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జూనియర్ న్యాయమూర్తి కె.లత ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ లోక్ అదాలత్ అవగాహన సైకిల్ ర్యాలీని కోర్టు నుండి ఐస్ ఫ్యాక్టరి, నాగిరెడ్డిపల్లె వరకు నిర్వహించారు. ఇందులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు, లాయర్ సుబ్బరామయ్య, మొహ్మద్‌అలీ, వినయ్‌కుమార్, ఆనంద్‌కుమార్, నూర్‌మహ్మద్, నరేష్, కోర్టు సిబ్బంది, నందలూరు ఎఎస్ శంకర్‌నాయక్, కోర్టు, పోలీసు సిబ్బంది, పిఎల్‌విలు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగా మోటరు సైకిల్ నడిపితే శిక్ష

నందలూరు, మే 12 ప్రభాతవార్త

అతివేగం ప్రమాదం, నేరం. శుక్రవారం నందలూరు కోర్టులో అతివేగంగా ఆటోలు, లారీలు నడిపినవారికి జూనియర్ న్యాయమూర్తి కె.లత 30 కేసుల్లో 30 మందికి 300 రూపాయలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రజలు వేగం కన్నా ప్రాణం మిన్న మీరు ఎవరైనా వాహనాలు అతివేగంగా నడిపినా శిక్ష తప్పదని నందలూరు పోలీసులు తెలియజేశారు.

# ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరం

వేంపల్లె, మే 12, ప్రభాతవార్త ః



విద్యాదీవెన, వసతిదీవెన నిధులను వైకాపా ప్రభుత్వం విడుదల చేయని కారణంగా రాష్ట్రంలో ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతిభావంతులైన విద్యార్థులకు, ఉచితంగా కార్పొరేట్ స్థాయి సాంకేతిక విద్యను అందించాలన్న ఉద్దేశంతో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ట్రిపుల్‌ఐటీలను ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలు అమలు చేసేదన్నారు. ప్రస్తుతం వీటి అమలులో ఆలస్యం అవుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వం వెంటనే విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలను ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు చెల్లించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# కొప్పరపు గురవయ్య జ్ఞాపకార్థం మజ్జిగ వితరణ

బద్వేలు అర్బన్, మే 12 ప్రభాతవార్త :



వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కీ॥శే॥ కొప్పరపు గురవయ్య జ్ఞాపకార్థం వారి భార్య కొప్పరపు వెంకట సుబ్బమ్మ, అల్లుడు, శ్రీ లక్ష్మీ బాలాజీ మెడికల్ స్టోర్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు సహకారంతో శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని మైదుకూరులో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, పసుపుల హిమబిందు, భాగ్యమ్మ, సరస్వతి చేతుల మీదుగా ప్రజలకు వితరణ చేశారు. అనంతరం మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, వాసవీ క్లబ్ ట్రెజరర్ తులసి సుధాకర్ మాట్లాడుతూ కీ॥శే॥ కొప్పరపు గురవయ్య మంచి తనానికి మారుపేరుగా నిలిచి పలువురిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా నేటికి పలువురిలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అటువంటి వారి జ్ఞాపకాలు ఎన్నటికీ మరువలేనివని, వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరం అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కనమర్లపూటి నాగేంద్ర, వల్లంకొండు అనీత్, చెక్కా అనిల్, మున్సిపల్ సిబ్బంది సుబ్రమణ్యం, నేలపాటి బాబు, చింతకుంట సుదర్శన్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

## విద్యుత్తు ఎఇ చలపతి

చిట్వేలి, మే 12 ప్రభాతవార్త

విద్యుత్తు మరమ్మతుల కార్యక్రమంలో భాగంగా రెండో శనివారం చిట్వేలి మండల పరిధిలో 13కెవి పత్తిగుంటవారిపల్లె సబ్‌స్టేషన్ పరిధిలోని పోల్లోపల్లె, గరుగుపల్లె, పత్తిగుంటవారిపల్లె గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని మండల ఎఇ చలపతి పత్రిక ప్రకటనలో తెలియపరిచారు.

# 14న వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## హనుమాన్ జయంతికి ఏర్పాట్లు పూర్తి



బద్వేలు అర్బన్, మే 12 ప్రభాతవార్త :

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 13వ తారీఖు శనివారం నుండి ఆదివారం వరకు రెండు రోజుల పాటు పట్టణంలోని సిద్దవటం రోడ్ సుమిత్రా నగర్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా పలువురు దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం ఉదయం నుండి స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 9 గంటల నుండి భక్తి శ్రద్ధలతో శాస్రోక్తంగా అశేష భక్తాదుల మధ్య శ్రీ హనుమాన్ వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. అలాగే సాయంత్రం 4 గంటల నుండి స్వామివారు పుర వీధులలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామివారి గ్రామోత్సవం వెంబడి కలసపాడుకు చెందిన శ్రీరామ కులుకు భజన బృందం గురూజీ గుడిమె సుదర్శన్ బృందం వారిచే గొప్ప చెక్క భజన కార్యక్రమంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కలవు. కావున ఈ నెల 13, 14 తారీఖులలో జరగబోవు హనుమాన్ జయంతి వేడుకలలో భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. స్వామివారి అభిషేకం, హనుమాన్ వ్రతంలో పాల్గొనదలచిన భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనాలి. ఆలయానికి ఎటువంటి రుసములు చెల్లించనవసరము లేదు. హనుమాన్ జయంతి ఉత్సవాలకు అవసరమైన చలువ పందిర్లు, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అత్యంత సుందరీకరణ చేసి ముందస్తుగా ఆలయ నిర్వాహకులు మరియు కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

### హనుమాన్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి :

ఈ నెల 13, 14 తారీఖులలో రెండు రోజుల పాటు హనుమాన్ జయంతి వేడుకలను పలువురు దాతల సహకారంతో సిద్దవటం రోడ్‌లోని ఫైర్ స్టేషన్ వెనుక భాగాన వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి జయంతి వేడుకలలో పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ విరివిరిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. తాము చే స్తున్న ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి వేడుకలకు సహృదయంతో సహకరించిన ప్రతి ఒక్కరికీ తమ కృతజ్ఞతలు. ఉత్సవాలకు సహకరించిన దాతలందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి కరుణ, కటాక్షాలు ఉండాలని ఆకాంక్షిస్తున్నాం.



**- వల్లంకొండు వెంకట రమణ, ఆలయ నిర్వాహకులు, బద్వేలు.**

### హనమాన్ వ్రతంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి:

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం కార్యక్రమం, ఆదివారం ఉదయం 9 గంటలకు హనుమాన్ వ్రతం కార్యక్రమంలో భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. కోరిన కోరెక్లు తీర్చే శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన స్వామివారి అనుగ్రహంతో అష్టైశ్వర్య, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటారు. కావున ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకొని జరగబోవు హనుమాన్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి.



**- పూజారి వీరేశాచార్యులు.**

# వైద్యరంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివి



రాజంపేట అర్బన్ , మే 12 ప్రభాతవార్త

వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని డిఎంహెచ్ఒ డాక్టర్ చిన్నిక్రిష్ణ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో నర్సులు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. విశ్రాంత సిహెచ్ఒ పిల్లి పిచ్చయ్య మాట్లాడుతూ నర్సులు డెలివిరిలు, ఇంటింటి ఆరోగ్య సర్వేల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ వికాస్, డాక్టర్ అశోక్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ మస్తాని, టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, యుడిసి సిద్ధిరామయ్య, నర్సులు విజయ కుమారి, నీరజ, ఎఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిక్షణలో మనమంతా భాగస్వామ్యం ఉందాం

## లైఫ్ కార్యక్రమంలో ట్రైనీ ఎఫ్ఆర్ఒ ధీరజ్



చిట్వేలి, మే 12 ప్రభాతవార్త

మంచి ఎంత ఎదుగుతున్నా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని, పర్యావరణాన్ని రక్షించడంలో మనమంతా భాగస్వాములు కావాలని చిట్వేలి ఫారెస్ట్ రేంజ్ ట్రైనీ అధికారి ధీరజ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన లైఫ్ (లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్) కార్యక్రమాన్ని అటవీశాఖ కార్యాలయంలో అధికారులు సిబ్బందితో కలిసి ప్రారంభించారు. తాను మాట్లాడుతూ ప్రతినిత్యం తన అవసరాల కోసం ఉపయోగించే వస్తు వ్యర్థాలనుంచి పర్యావరణం కలుషితమవుతుందని, దానిని మార్చడం మన వ్యక్తిగత, రోజువారి అలవాట్లతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఇంధనం పొదుపు, అవసరం మేరకు వస్తువులను వాడడం, ప్లాస్టిక్ వాడకం ఆపివేయడం, అధికంగా చెట్లను నాటడం లాంటి కార్యక్రమాలను ప్రతిఒక్కరు బాధ్యతగా చేపట్టినప్పుడే పర్వారణానికి రక్షణ కలుగుతుందని అన్నారు. ప్రతిఒక్కరు జీవనశైలిలో వ్యర్థాలను సృష్టించే వనరులు, ఉపయోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్ధేశ్యమని తెలిపారు. తదుపరి అటవీశాఖ కార్యాలయ ప్రాంగణాన్ని అందరూ కలిసి శుభ్రపరిచారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్‌లు శ్రీనివాసులు, బీట్ ఆఫిసర్‌లు వెంకటసుబ్బమ్మ, శేఖర్, రాజారావు, చెంగమ్మ, సుధాకర్, ప్రొటక్షన్ వాచర్స్, స్ట్రైక్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా కోటవీధి రోడ్డు పనులు

పోరుమామిళ్ళ రూరల్, మే 12ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యులు సిఎం. రమేష్ నిధుల నుంచి విడుదలైన 30 లక్షల సొమ్ముతో పోరుమామిళ్ళ పట్టణం కోటవీధిలోలోని 20 అడుగుల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శుక్రవారం నాలుగు ట్రాక్టర్లు, ఒక డోజర్‌తో పనులు చకచకా జరుగుతున్నాయి. కూలీలు రోడ్డును చదును చేస్తూ ఇరుపక్కల ఉన్న గుంతలను పూడ్చడం జరుగుతోంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే కోటవీధి రూపురేఖలు మారనున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. పోరుమామిళ్ళ మేజర్ పంచా యతీ సర ్పంచ్ యనమల సుధాకర్‌నాయుడు దగ్గరుండి పనులను పర్యవేక్షస్తున్నా రు. కోటవీధి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం

రైల్వేకోడూరు రూరల్, మే 12 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని గ్రంథాలయంలో వేసవి విడిది కార్యక్రమం నందు విద్యార్థులకు పలురకాల చిత్రలేకణం, పలురకాల సాంస్కృతిక విభాగాలను గ్రంథాలయ అధికారి ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మే 8 నుండి జూన్ 11వ తేది వరకు సమ్మర్‌క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి గ్రంథాలయంకు వస్తున్న ప్రతిఒక్క విద్యార్థిని విద్యార్థులకు పలు ఆసక్తికర గ్రంథాల పట్ల విద్యార్థుల్లో నైపుణ్యతను కల్పిస్తున్నామని అన్నారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులు కొన్ని గంటల పాటు పలురకాల శాస్త్రీయ పుస్తకపఠనం, డ్రాయింగ్, చిట్టిపొట్టి కథలు తదితర రంగాల పట్ల విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రమణ్యంశర్మ నేర్పిస్తున్నారని, ఈ కార్యక్రమానికి దాదాపు 30 మందికి పైగా చిన్నారులు పాల్గొంటున్నారని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమన్వయకర్త మందపాటి శంకరయ్య, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# మనబడి నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, మే 12 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లాలో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ లేఔట్లలో స్టేజి కన్వర్షన్ మీద దృష్టి సారించాలని, మనబడి నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ గట్టిగా హెచ్చరించారు. శుక్రవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ గిరీష జిల్లాలో జరుగుతున్న జగనన్న హౌసింగ్ లేఔట్లలో ఇళ్ల నిర్మాణ పనులు, మనబడి నాడు నేడు పనుల మీద హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ లేఔట్లలో స్టేజి కన్వర్షన్ మీద దృష్టి సారించాలని, మనబడి నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ గట్టిగా హెచ్చరించారు. ప్రతి లేఔట్ నందు మౌలిక సదుపాయాలు అన్ని లైన్ డిపార్టుమెంటు సమన్వయము తో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండలము లో ని బిబిఎల్ హౌసెస్ అన్ని బి ఎల్ స్టేజికి వచ్చే విధంగా కృషి చేయాలని తెలియచేసారు.

# వైసీపీ అరాచక పాలనకు కోర్టులో చెంపపెట్టు

కడప వైద్యవిభాగం, మే 12, ప్రభాతవార్త:



వైసీపీ అధికార మదంతో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణుప్రీతంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కోర్టులో జీవో నెంబరు 1ని రద్దు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు ఇప్పటికైనా మానుకోవాలన్నారు. ప్రభుత్వం తప్పులు చేస్తే ప్రజల కోసం నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలు చేసే హక్కు ప్రతిపక్షాలకు ప్రజా సంఘాలకు ఉందన్నారు. కోర్టులో ఎన్నిసార్లు ఓడిపోయినా జగన్ ప్రభుత్వానికి బుద్ధి రాలేదన్నారు. ఇకనైనా మీ పద్ధతులు మార్చుకొని ప్రజా సంక్షేమం కోసం పనిని చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమజ్జయంతి మహోత్సవం

కడప వైద్యవిభాగం, మే 12, ప్రభాతవార్త:

నగరంలోని పాత బస్టాండు వద్ద గల శ్రీశ్రీశ్రీ గాలిదేవర ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ హనుమజ్జయంతి మహోత్సవం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు భక్తులందరి సహకారంతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. 13వ తేదీ కలశ పూజ, కలశ హోమం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. అలాగే 14న విశేష అలంకరణ, మంత్రపుష్పం, నైవేద్యం, సర్వదర్శనం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాద వినియోగం ఉంటుందని తెలిపారు.

# ఘనంగా కువైట్‌లో మహానాడు

కడప వైద్యవిభాగం, మే 12, ప్రభాతవార్త:



కువైట్ ఎన్నారై పిలుపు మేరకు శుక్రవారం జరిగిన మహానాడు కార్యక్రమానికి జిల్లా నుంచి టీడీపీ కడప నగర ఇన్‌ఛార్జి అమీర్‌బబాబు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెదేపా నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ టెన్త్ ఫలితాల్లో శాన్వి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత

రాజంపేట అర్బన్, మే 12 ప్రభాతవార్త



జె.సాయిదుర్గారెడ్డి, బి.గుణకీర్తి

సిబిఎస్ఇ శుక్రవారం విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో మండలంలోని బోయనపల్లె శాన్వి విద్యా సంస్థలో నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. శాన్వి బాలిక బి.గుణకీర్తి 88 శాతం మార్కులతో ప్రథమ స్థానం, ఎ.సాయిదుర్గారెడ్డి 87 శాతం మార్కులతో రెండోస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ పి.విజయనిర్మల తెలిపారు. ఈ ఫలితాల్లో 10 మంది విద్యార్థులకు డిస్టింక్షన్ వచ్చిందన్నారు. 36 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధరణ ఫలితాలు సాధించడం సాన్వి ప్రత్యేకత అని శాన్వి విద్యా సంస్థల ఛైర్మన్ కె.శరత్ కుమార్‌రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థకు ఇంతటి విజయాన్నిందించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అద్యాపకులను ఆయన అభినందించారు. ఫలితాల అనంతరం ఏర్పాటు చేసిన అభినందనసభలో గుణకీర్తి, సాయిదుర్గారెడ్డిలను అభినందించారు. సమావేశంలో సిఇఒ శంకర్‌రాజు, మేనేజింగ్ డైరెక్టర్ భారత్ కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'ఏ మాస్టర్ పీస్'

తెలుగులో సూపర్‌హీరోస్ తరహా చిత్రాలు తక్కువే.. కానీ సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆ చిత్రాలూ ప్రూవ్ చేశాయి.. త్వరలోనే తెలుగులో మరో సూపర్ హీరో సినిమా రాబోతోంది.. ఈసినిమాకు ఏ మాస్టర్ పీస్.. అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. శుక్ర, మాటరాని మౌనమిది. అంటూ బ్యాక్ టు బ్యాక్ కమర్షియల్ హిట్స్‌తో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుకు పూర్వాజ్ డైరెక్షన్‌లో సినిమా బండి బ్యార్‌పై శ్రీకాంత్ కంద్రాగుల ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రెండో చిత్రమిది.. మొదటి చిత్రం సైఫై ..ఇతివృత్తంగా షూటింగ్ జరుపుకుంటుంది.. ఇపుడు లేటెస్ట్‌గా ఈ బ్యానర్ నుంచి వచ్చే రెండో మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఏ మాస్టర్ పీస్ అనేటైటిల్‌కు తగ్గట్టుగానే ఓ మాస్టర్ పీస్ లాంటి సూపర్ హీరో సినిమా రాబోతోందని ఈ పోస్టర్‌ను చూడగానే అర్థమవుతోంది.. ఇప్పటి వరకు హాలీవుడ్‌లో వచ్చిన సూపర్ హీరోస్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది లుక్. ఇప్పటి వరకు విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ కృష్ణ సూపర్‌హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీని పోస్టర్‌లోనే అనేక విశేషాలు కన్పిస్తున్నాయి.. టైటిల్ లోని ఏ అక్షరం నిప్పులు చిమ్ముతూ వలయాకారంలో ఉంది. ఆ వలయం లోని శక్తి హీరోకూ ఉందనే అర్థం వచ్చేలా అతని కుడిచేతికి సైతం అదే కన్పిస్తుంది.. అతని వెనుక శివలింగంతో పాటు, నెలవంక నుంచి పౌర్ణమి వరకూ చంద్రుడి పరిణామక్రమం



, కూడ ఉంది.. పోస్టర్‌లో ఎక్కువ ఆసక్తి కల్గిస్తున్న అంశంకూడ ఇదే. సిం పుల్‌గా కన్పిస్తున్నా.. చాలా పవర్‌ఫుల్ పాత్రనే డిజైన్ చేసినట్టున్నారు దర్శకుడు.. హాలీవుడ్ రేంజ్ కంటెంట్‌తో వస్తున్నారని అర్థం అవుతోంది. పెద్దలతోపాటు పిల్లలకు కూడ నచ్చేలా ఈ సూపర్‌హీరో పాత్రను డిజైన్ చేశారు. అరవింద్‌కృష్ణ, అషురెడ్డి, స్నేహాగుప్తా, జ్యోతిరాయ్, అర్చనా అనంత్, జయప్రకాష్

# 'అన్‌స్టాపబుల్' త్వరలో రాబోతోంది

'పిల్లా నువ్వులేని జీవితం', 'ఈడోరకం, ఆడోరకం' వంటి హాస్యభరిత ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలోరూపొందుతున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'అన్‌స్టాపబుల్'.. బిగ్‌బాగ్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో




రిజత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన అన్‌స్టాపబుల్ టీజర్,పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ఖరారుచేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. జూన్ 9న ఈచిత్రం విడుదల కానుంది.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. బ్లాక్‌బస్టర్ ధమాకా కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు..

# నిఖిల్ నేషనల్ థ్రిల్లర్ 'స్పై'

నిఖిల్ పాన్-ఇండియన్ మూవీ, నేషన్‌థ్రిల్లర్ 'స్పై'.. (మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను) అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ యొక్క రహస్యాల ఆధారంగా రూపొందించబడిందని మేకర్స్ ఇటీవల విడుదల చేసిన వీడియో ద్వారా సూచించిన సంగతి తెలిసిందే.. ఢిల్లీలో చారిత్రా త్మకం ఈవెంట్ చోటుచేసుకో నుంది. స్పై టీజర్ మే15న కర్తవ్య పథ్ (రాజ్‌పథ్)లో విడు దల కానుంది.. ఈ ఐకానిక్ ల్యాండ్ మార్క్‌లో మూవీ టీజర్ లాంచ్ కావటం ఇదే తొలిసారి.. కౌంట్ డౌన్ ఇపుడు ప్రారంభమవుతున్నందున మీ క్యాలెండర్‌లను మార్క్‌చేసుకోండి. అందరితోపంచుకోండి.. అద్భుతమైన ఘట్టం ఒకటి తెరపైకి రాబోతోందని అందరికీ తెలియజేయండి అంటూ మేకర్స్ ప్రకటించారు.. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు . ఈ చిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్ మెంట్స్ పై కె.రాజశేఖర్‌రెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మించారు.. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా కన్పించనుంది.. సన్యా ఠాకూర్ సెకండ్ ఫీమేల్ లీడ్‌లో పవర్‌ఫుల్ రోల్ పోషి స్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈ ఏడాది జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.





స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకురాలు నందినిరెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటించిన కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. మే 18న ఈచిత్రం విడుదల కానుంది.. చిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ సీనియర్ నటి గౌతమి మీడియాతో మాట్లాడారు.

# గౌరవంగా భావిస్తున్నా

**ఇది మీకు సెకండ్ ఇన్నింగా?.. థర్డ్ ఇన్నింగా?**

ఎలా అయినా అనుకోవచ్చు.. ఇన్నింగ్ ఉండటమే సంతోషం (నవ్వుతూ)

**ఇప్పటికీ షూటింగ్, సినిమాను ఎంజాయ్ చేయగలుగుతున్నారా?**

ఎంజాయ్ చేయగలుగుతున్నాను కాబట్టే ఇంకా చేయగలుగుతున్నాను.. ఈ విషయంలో సంతోషపడుతున్నాను. ఒక రకంగా గర్వపడతున్నాను.. సినిమా నా ఫస్ట్ లవ్ అనే అనొచ్చు... సినిమా అనేది ఎండ్ లెస్.. నటిగా కాకుండా సినిమాకు సంబంధించిన చాలా విభాగాల్లో పనిచేశాను.. కానీ ఇప్పటికీ అదే ఎక్సయిట్‌మెంట్ .నేర్చుకోవటానికి చాలా ఉంది. ఇపుడు ఫిల్మ్ మేకింగ్ ఇంకా ఆసక్తికరంగా ఉంది.. యంగ్‌స్టర్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్ సినిమాలు చేస్తున్నారు.



నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి..

**'అన్నీ మంచి శకునములే' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు మీనాక్షి... చాలా లవ్లీ క్యారెక్టర్. ఒక డ్రీమ్ మదర్.. వైఫ్, ఫ్రెండ్ ఎలా ఉండాలని ఉంటుందో మీనాక్షి పాత్ర అలా ఉంటుంది. తను ఫ్యామిలీని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా చెప్పాల్సింది నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి

**ఈచిత్రంలో మీ ప్రయాణం ఎలా మొదలైంది.?**

స్వప్నగారు ఫోన్‌చేశారు. గౌతమిగారు ఇందులో ఒక పాత్ర ఉంది. మీరు తప్ప ఎవరూ కన్పించటం లేదు. ఒకసారి వింటారా? అని అడిగారు. విన్నాను.. చాలా నచ్చింది. అలా జర్నీ మొదలైంది.

**మహిళా దర్శకురాలు మహిళా నిర్మాత, అంతా ఫీమేల్ డామినేషన్ కన్పిస్తుంది కదా?**

మంచిదే కదండి.. (నవ్వుతూ).. నేను ఎపుడూ జెండర్‌ని బట్టి ప్రతిభ, సామర్థ్యాన్ని జడ్జ్ చేయను.. ఒక లక్ష్యం ఉంటే దాని కోసం ఎవరైనా ప్రయత్నించాల్సిందే.. ఈ విషయంలో అయితే అద్భుత మైన ప్రొడ్యూసర్, అద్భుతమైన డైరెక్టర్ నందినిరెడ్డి గోల్డెన్ హార్ట్ డైరెక్టర్.. తను ఎపుడూ ప్రశాంతంగా ఉంటుంది. స్వయం నియంత్రణ ఉన్న దర్శకురాలు..స్వప్నగారు విషయానికొస్తే. ఒక గొప్ప నిర్మాతకు ఉండాల్సిన లక్షణాలన్నీ తనలోకన్పించాయి.. నేను ఎక్కడో చెన్నైలో ఉంటే వెదికి పట్టుకుని మరి కథని ఆపాత్రని చెప్పించారు.. ఒక దర్శకుడి విజన్‌కి తగ్గట్టు పనిచేసే, వారికి ఏం సమకూర్చాలో తెలిసి నిర్మాత ప్రియాంక.. స్వప్న ఇద్దరూ వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్.. ఈ విషయం లో అశ్వనీదత్ గారికి నిజంగా హ్యాట్సఫ్ . ఇద్దరు పిల్లల్ని ఎంతో చక్కగా ప్రోత్సహించి ఇంత గొప్ప స్థితికి తీసుకొచ్చారు.

**కొత్త సినిమాల గురించి?**

బోయపాటిగారి సినిమా చేస్తున్నాను. అలాగే ఒక వెబ్‌సిరీస్ పూర్తయింది.. అలాగే మరోఅమెజాన్ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. ఇంకా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి..

**మీ ప్రాజెక్టులు చూస్తుంటే వచ్చిన గ్యాప్‌ను ఫిల్‌చేయటానికి ప్రయత్నిస్తున్నారని అనుకోవచ్చా?**

నేను వర్క్ హోలిక్ . ఏదో పని ఉండాల్సిందే.. ఇన్నాళ్ల తర్వాత కూడా ఇలాంటి మంచి పాత్రలు వెతుక్కుంటూ రావటం ఒక గౌరవంగా భావిస్తున్నాను.

**మీ అమ్మాయికి నటనపై ఆసక్తి ఉందా?**

మా అమ్మాయి ఫిల్మ్ మేకింగ్ చదువుతోంది..తనకు కెమెరా వెనుక ఉండటం ఇష్టం.

# సత్యదేవ్ 'జీబ్రా'



టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా.పద్మజ ఫిలింస్ ప్రై.లి ,ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. సత్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయింది.. మేకర్స్ తాజాగా శుక్రవారం పోస్ట్‌ప్రొడక్షన్ పనులను ప్రారంభించారు. త్వరలోనే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇదివరకు ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్థ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందనుంది.. ఈచిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. సుమన్ ప్రసార బాగే సహనిర్మాతగా ఉన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.

# 'నేను స్టూడెంట్ సార్' రిలీజ్ డేట్



'స్వాతిముత్యం' సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్. ఇపుడు 'నేను స్టూడెంట్ సార్' తో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు.. ఈచిత్రానిక రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్‌పై మంచి అంచనాలు నెలకొల్పాయి.. ఫస్ట్ సింగిల్‌కు మంచి ఆదరణ లభించింది.. కాగా, ఈచిత్రం కొత్త విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. నేను స్టూడెంట్ సార్ జూన్ 2న విడుదల కానుంది.. జూన్ రెండో వారంల తర్వాత విద్యాసంస్థలకు వేసవి శెలవులు ముగుస్తాయి కాబట్టి ఇది అనువైన డేట్‌గా తెలిపారు. గణేష్, అవంతిక దస్సాని సహా ప్రముఖ తారాగణం ఉన్న ఈ పోస్టర్‌ద్వారా మేకర్స్ అనౌన్స్‌చేశారు. రిలీజ్ డేట్ ఎంతోదూరంలో లేదు కాబట్టి ప్రమోషన్స్ జోరు పెంచనున్నారు. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో కన్పించనున్నారు. కృష్ణచైతన్య కథ అందించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

# 'సుడిగాలి' సుధీర్ కొత్త చిత్రం


సుడిగాలి సుధీర్, దివ్య భారతి హీరోహీరోయిన్లుగా 'పాగల్' ఫేమ్ దర్శకుడు నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఎస్ఎస్4.. నిర్మాతలు చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల , బెక్కం వేణు గోపాల్.. లక్కీమీడియా , మహారాజా క్రియేషన్స్ బ్యానర్స్ ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. శుక్రవారం ఈసినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు డి.సురేష్‌బాబు, కెఎస్ రామారావు, సూర్యదేవర రాధాకృష్ణ, కెఎల్ దామోద ప్రసాద్ ఈ




పూజాకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. జెమిని కిరణ్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా స్క్రిప్టు ఏడాది క్రితం ఫైనల్ అయ్యిందని, 4,5 నెలల నుంచి ప్రీప్రొడక్షన్ గట్టిగా చేశామన్నారు.. ఈసినిమాకు సంబంధించి బెక్కం వేణుగోపాల్‌గారే కర్త,కర్మ, క్రియ అన్నారు. ఈసినిమాకు లియో మ్యూజిక్ అందిస్తున్నారని తెలిపారు. మాచిత్రాన్ని అందరూ సపోర్ట్‌చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు నరేష్ కుప్పిలి మాట్లాడుతూ, సుధీర్‌గారికి ఈ కథను ఒక గంట నెరేట్ చేయగానే ఆయనకు బాగా నచ్చి ఒప్పుకున్నారని అన్నారు. మా ప్రొడ్యూసర్స్ ఈసినిమా విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్నీ చేసి పెట్టారన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్, హీరో సుడిగాలి సుధీర్ తదితరులు మాట్లాడారు.

# 'చక్రవ్యూహం' టీజర్ రిలీజ్

విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు అజయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'చక్రవ్యూహం'.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు. సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్నారు. ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా టీజర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈచిత్ర దర్శకుడు మధుసూధన్ మాట్లాడుతూ, మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దివంగత సూపర్‌స్టార్ కృష్ణగారు విడుదల చేశారని



గుర్తుచేసుకున్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. యూనిట్ బాగా సహకరించిందన్నారు. ప్రముఖ నటుడు అజయ్ ఈచిత్రంలో పవర్‌ఫుల్ పోలీసు రోల్‌లో కన్పించనున్నారని తెలిపారు. విడుదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. అద్భుతమైన విజువల్స్ చాలా బాగున్నాయి.. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని జూన్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. అజయ్,జ్ఞానేశ్వరి, వివేక్‌త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్ఞా నయన్, శుభలేఖ సుధాకర్, రాజీవ్‌కనకాల, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, కిరీటి, రాజ్ తిరందాసు, రవితేజ, మోహన్ తదితరులు నటిస్తున్నారు.

